ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No H. 543

★★★. Telephones 71212 7434

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122904

పంచుటి 14
పంచిక 43

విజయవాడ, ఆగస్టు 12, 1973 ఆదివారం

8 పేజీలు
18 పైసలు

కడుపు నిండా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారసింహలేహ్యం (రిజిస్టర్డు బ్రాండ్)
పాలిమ్రీ, పసేదామ్రీ, రక్తితము, కుంకుమపువ్వు, మొ. అనేక వస్తు మిశ్రమాయము. అన్నివిధములైన వరముల బహిశ్శరణము పోగొట్టి ధాతువృద్ధి, వరములకు పటుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమ మైనది. 220 గ్రా. డబ్బా రు. 5—50. పోస్టేజి ఉచితము.
పి.శి.పి.అండ్ కో. పెరిదేపి, ప్రకాశం జిల్లా
సర్వ క్యాన్సరు, వైద్య సంబంధ ఉచితము. విజిటింగు యివ్వబడును.

లిపిడెక్స్ కాప్స్యూల్స్
సన్నముగా నుండగోరుదురా ?
సులభమైన విధానము — లిపిడెక్స్ వాడండి.
శరీరముయొక్క అదనపు బరువు, లావును, ఉదర పరిణామమును తగ్గించి దృఢత్వమును కలుగజేయును. ఆహార నియమము లేదు. దుష్ఫలితము నీయదు మలబార్ కెమికల్స్ వారిచే పార్ఘాట్ లో తయారుచేయబడినది. వివరములకు — దస్త్రిబ్యూటర్స్ ఆంధ్రప్రాంతం మానెపల్లి నాగేశ్వరరావు & కో. లీపవరం-విశాఖపట్నం జిల్లా
తెలంగాణా మోర్ కెమిస్ట్స్, బషీర్‌బాగ్, హైదరాబాద్.

లోకో సిబ్బంది సమ్మెపై చర్చలు ఫలప్రదం కాగల సూచన

'గోధుమ టోకు వాణిజ్యం స్వాధీనం సరైననిర్ణయమే'

—ప్రధాని ఇందిరా గాంధి సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 11— గోధుమ టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొనకపోతే ధాన్యం ఇప్పటి కంటె హెచ్చుగా దొరికి వుండేదన్న వాదన సత్యదూరమైనదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పేర్కొన్నారు.

ప్రభుత్వ సంస్థలకు రైతులు ధాన్యం అమ్మడం ఇష్టంలేని స్వాయత్తులే ఈ వాదనను ప్రారంభించారని ఆమె పేర్కొనరాదు.

కాంగ్రెస్ పార్టీ పత్రిక అయిన సోషలిస్టు ఇండియా ప్రత్యేక సంచికలో ప్రచురించిన ఒక ఇంటర్వ్యూలో ధాన్యం సేకరణకు సమగ్ర కృషి జరగలేదని ఆమె అంగీకరించారు.

ప్రస్తుత విపత్కర పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ తగినంతగా ప్రజలను సమీకరించలేక పోయిందని ఆమె అన్నారు. ప్రతిఎజెండాలు మాత్రం. ప్రభుత్వానికి ధాన్యం అమ్మరాదని రైతులకు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారని ఆమె పేర్కొన్నారు.

కొచ్చిన్ సమీపాన ప్రభుత్వ యాజమాన్యంలో ఎరువుల ఫ్యాక్టరీలో రకరకాల ఉత్పత్తులను నిర్వహించడానికి వీలుగా 18 కోట్ల పెట్టుబడితో తగు ఏర్పాట్లు జరపడానికి ఉద్దేశించిన పథకాన్ని కేంద్రప్రభుత్వ పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వశాఖ అంగీకరించింది.

రైల్వే మంత్రి శ్రీ మిశ్రా ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 11— 10 రోజులుగా సమ్మెలోవున్న లోకో సిబ్బంది సమస్యకు ఈ సాయంత్రం లోగానే పరిష్కారం కుదరగల అవకాశాలు వున్నవని రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు ఆశాభావం వెలిబుచ్చారు.

శ్రీ మిశ్రా పత్రికలవారితో మాట్లాడుతూ అఖిల భారత లోకోసిబ్బంది కార్యాచరణ సంఘంతో నిన్న రాత్రి జరిపిన చర్చలలో అపరిష్కృతంగా వుండిపోయిన చిన్న అంశం" వున్నదని, ఈ విషయాన్ని ఈ సాయంత్రం వాగ్దాన గంటలకు జరిగే మరొక సమావేశంలో చర్చించగలమని అన్నారు

అంతకుముందు శ్రీ మిశ్రా కార్మిక మంత్రి శ్రీ రఘునాథరెడ్డితో అరగంట పేపు చర్చించారు శ్రీ రెడ్డి అంతకు ముందు సిబ్బంది నాయకులతో చర్చలు జరిపారు.

కార్మికులు డ్యూటీచేసే గంటలను తగ్గించే విషయమైచర్చించిన ప్రతిపాదనను పరిష్కరించేందుకు అఖిల భారత లోకో సిబ్బంది సంఘం నాయకులు ముగ్గురు నేటి ఉదయం ఇక్కడ కార్మికశాఖ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డితో చర్చలు ప్రారంభించారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ సభాపతి, మరి ఇద్దరు నాయకులు శ్రీ రెడ్డితో సంధానకర్తలు జరుపుతున్నారు.

శ్రీ రెడ్డితో చర్చల అనంతరం రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాతో చర్చలు ప్రారంభం కావున్నవి.

తుది నిర్ణయం చేయకపోయినప్పటికీ చర్చలు సంతృప్తికరంగా వున్నవని శ్రీ సభాపతి నిన్న పత్రికలవారితో అన్నారు.

ఇంతవరకు శ్రీ మిశ్రా ప్రకటించిన పాముదూతిక, సహకారాన్ని రైల్వే కార్మికులు తిరస్కరించడం అవసరమని పార్లమెంటులో విజ్ఞప్తి కమ్యూనిస్టు పార్టీ నిర్వాహకులు శ్రీ ఎన్. ఎం. బెనర్జీ, ఎ. కళ్యాణసుందరం కోరారు.

14 నుంచి ఎనిమిదికి డ్యూటీ గంటలను తగ్గించాలన్న సిబ్బంది కోరికను ఆమోదించవలసిన అవసరం వున్నదని వీరు నొక్కి చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ రోజు సాయంత్రం లోగా వీరిద్దరు రైల్వే మంత్రి శ్రీ మిశ్రాను కూడా కలుసుకోనున్నారు.

"లోకో సిబ్బంది పని గంటల తగ్గింపు"

రైల్వే మంత్రికి శ్రీ బెనర్జి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 11— లోకో సిబ్బంది పని గంటలను రోజుకు ఎనిమిది గంటలకు తగ్గించాలని విజ్ఞప్తి చేసిన మిహాభాయ్ కమిటీ నివేదికను ఆమోదించాలని లోక సభలోని కమ్యూనిస్టుపక్షం నాయకులు శ్రీ బెనర్జీ రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

రైల్వే పాలకులతో సంప్రతించేందుకు అవకాశం కల్పిస్తామని లోకో సిబ్బంది సంఘానికి హామీ నివ్వాలని ఆయన కోరారు.

మద్రాస్. బొంబాయి మధ్య మైక్రోవేవ్ టి. వి. లింక్

మద్రాసు, ఆగస్టు 11— మద్రాస్. బొంబాయి మధ్య టెలివిజన్ కార్యక్రమాలు రిలే చేసే నిమిత్తం మైక్రోవేవ్ టెలివిజన్ లింక్ ఏర్పాటు చేయడానికి మద్రాస్ టెలిఫోన్స్‌వారు ఒక పథకం తయారుచేస్తున్నారు.

ఈ సౌకర్యం అయిదవ ప్రణాళికా కాలంలో అందుబాటులోనికి వస్తుందని టెలిఫోన్ జనరల్ మేనేజరు శ్రీ అనంత్‌రామన్ చెప్పారు.

పాల ఉత్పత్తిదార్ల సమ్మె విరమణ

హైదరాబాద్, ఆగస్టు 11 — తమ నిర్ణయం గురించి పునః పరిశీలన జరుపుతామని ప్రభుత్వం నిన్న విజ్ఞప్తి చేయడంవల్ల అంతకుముందు నేటి నుంచి సమ్మె ప్రారంభిస్తామని ప్రకటించిన కొందరు పాల ఉత్పత్తిదారులు సమ్మెను విరమించి నేమ కున్నారని పాల కమిటీసభ్యుడు డాక్టర్ ఎ. సూర్యప్రకాశరావు నేటి ఉదయం చెప్పారు.

గవర్నర్ పరిపాలనలో శ్రీ వి. కె. రావు నిన్న విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ. ఇంతవరకు మంజూరుచేసిన పాల ధరల హెచ్చింపు ఉత్పత్తిదారుల అదనపువ్యయానికి పరిహారం చేకూర్చాలనని ప్రభుత్వం భావించిందని చెప్పారు.

అయితే, ధర ఇంకా హెచ్చించడంవల్ల పాలవినియోగ ధర పెరుగుతుందని, ఇప్పటి పరిస్థితులలో ఇదిసరికాదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ లో వరదల బీభత్సం

ఢాకా, ఆగస్టు 11—బంగ్లాదేశ్ అంతటా కనీవినీ ఎరుగని వరద బీభత్సం ఏర్పడింది. బ్రహ్మపుత్ర, మేఘ్నా, జమునా నదులతో వాటి అన్ని రకాల నదులు పొంగి పొరలుతున్నాయి.

ఈ వరదలవల్ల మనుషులు అయిదు లక్షల మందికి నష్టం జరిగింది. వేలాదిమంది నిర్వాసితులయారు. వరి, జనపనార పైర్లు ధ్వంసమయినవని,

కొన్నిచోట్ల రోడ్లకు గండ్లు పడినవి.

దహ్యాబాయ్ పటేల్ మృతి

రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల శ్రద్ధాంజలి

బొంబాయి, ఆగస్టు 11— సర్దార్ వల్లభాయ్ పటేల్ కుమార్తెయు, స్వతంత్ర పార్టీ పార్లమెంటు సభ్యురాలు శ్రీ దహ్యాభాయ్ పటేల్ నేటి తెల్లవారుఝామున సుమారు 5 గంటలకు ఇక్కడి ఆస్పత్రిలో మరణించారు. ఆయన వయస్సు 78 సంవత్సరాలు

ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

ఆయన మరణించిన సమయంలో ఆయన సమీప బంధువులు భార్య, సోదరి మణిబెన్, కుమార్తెలు గౌతమ్, పార్లమెంటు సభ్యుడు బహుభాయ్ పటేల్ వున్నారు.

మెదడు నరాలకు సంబంధించిన అజ్ఞు చేయడం వల్ల గత బుధవారం నాడు శ్రీ పటేల్‌ను స్థానిక ఆస్పత్రిలో చేర్చారు.

నిన్న సాయంత్రం అయిన పరిస్థితి ప్రమాదకరంగా మారింది.

శ్రీ దహ్యాభాయ్ పటేల్ భౌతికకాయానికి నేటి మధ్యాహ్నం ఇక్కడ వందనవాడి ఎలెక్ట్రిక్ క్రెమెటోరియంవద్ద అంత్యక్రియలు జరిగాయి.

తన తండ్రి చనిపోవడానికి కొద్ది సేప

(మిగతా 2 వ పేజీలో)

ప్రేలుడు వల్ల 12 మంది దుర్మరణం

పూనా సమీపాన మందు గుండు ఫ్యాక్టరీ వద్ద

పూనా, ఆగస్టు 11— ఇక్కడికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో కిర్కీ వద్దవున్న మందుగుండు ఫ్యాక్టరీలో ఉదయం 11 గంటలకు ప్రేలుడు సంభవించింది పరిణామంగా 12 మంది కార్మికులు అక్కడికక్కడే చనిపోయారు. మరి 11 మంది గాయపడినారు.

అయితే బాణాసంచా మందు కూర్చే గదిలో సంభవించిన ఈ ప్రేలుడువల్ల ఫ్యాక్టరీలోని ప్రక్క భవనాలకు ఎట్టి నష్టం కలుగలేదు

అశోకా శాండల్ పుడ్-ఫేస్-టాల్కం మరియు అల్పర్సస్ పౌడర్సు

వెనవ వచ్చినదని భయమా? యింత మాత్రము చద్దు.

ఇప్పటినుండియే అశోకా [illegible] పౌడర్సును ఉపయోగించుము. అందువలన వేసవిలో తల్లి చెమటగుల్లలు, చర్మముపొడుపు—చర్మము మంటలు వస్త్రాలను దరికి చేరనివ్వదు. చల్లగా, హాయిగాఉండవచ్చును. అయినా వెల ఏమీ హెచ్చులేదు. వీటి ప్రసిద్ధివిగాంచి అనేక వికిరీరకములు కొల్లలుగా బయలుదేరినగాన అవలు అశోకా మార్కు అడిగి కొనండి—అప్పుడే గుణమునుపొందగలరు—పరిమళమునుపొందగలరు.

విజయా కెమికల్సు — మద్రాసు-7.



1973 ఆగస్టు 12 ఆదివారం	1973 ఆగస్టు 13 సోమవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర శ్రావణశుద్ధచతుర్దశి తె॥ 5.40 ఉత్తరాషాఢ. రా॥ 9.26 వర్జ్యం: రా॥ 1.47 నుంచి 3.31. వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర శ్రావణ పూర్ణిమ పూర్ణిమ: పూర్తి. శ్రావణం: రా॥11.31. వర్జ్యం: రా॥3.48 నుంచి 5.31 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ప్రమాదకర ప్రతిపాదన

నియంతృత్వం తనను తాను విస్తరించుకొన గోరుతుంది; తనను తాను శాశ్వతం చేసుకొనగోరుతుంది.

అందువల్ల "పరిమిత నియంతృత్వం" అనే మాటకు అర్థంలేదు. "నియంతృత్వం", "పరిమితి" అనే పదాలు ఒకదానితో ఒకటి పొసగనట్టివి.

అయినా, పార్లమెంటు సభ్యుడు శ్రీ శశి భూషణ్ ఇటీవల పదే పదే "పరిమిత నియంతృత్వం" అవసరమన్న సూచన చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిలో మన దేశానికి ఇదొక్కటే శరణ్య మన్న భావాన్ని వెల్లడిస్తున్నారు.

ఇది నిరాశతోకూడిన సూచన. నిస్పృహతో కూడిన సూచన. కనుకనే దీన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మొన్న పూర్తిగా త్రోసిపుచ్చారు.

మన దేశం స్వాతంత్ర్యం పొందగానే బ్రిటిష్ వ్యవస్థను సమూలాగా స్వీకరించింది; పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఎంచుకొన్నది.

పార్లమెంటరీ వ్యవస్థపై ఆధారపడిన దొక్కటే ప్రజాస్వామ్యం కాకపోవచ్చు. అది నూటికి నూరుపాళ్లు నిర్దుష్టమైనదని కూడా చెప్పలేము. కాగా, అమెరికాలో వలె ప్రెసిడెన్షల్ ప్రజాస్వామ్య వ్యవస్థకూడా వుండవచ్చు.

అయినా, మన రాజ్యాంగ నిర్ణేతలు వున్నంతలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యమే ఉత్తమమైనదని, అమెరికన్ రాజ్యాంగ వ్యవస్థ కంటె ఇదే మన దేశానికి తగినట్టిదని దానినే వరించారు.

కడచిన పాతిక సంవత్సరాలలో మన ప్రజాస్వామ్య వ్యవస్థ ఎన్నో ఒడుదుడుకులకు లోనైంది; ఎన్నో సార్లు నగుబాట్లపాలైంది; ఎన్నోసార్లు అది మనకు తగినదేనా అనిపించిన ఘట్టాలు కూడా లేకపోలేదు.

అయినా, అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యమే పనికిమాలినదన్న నిరాశ తగునా, నిస్పృహ తగునా? దాన్ని ఒకసారి రద్దు చేయడమే జరిగితే, లేదా పరిమితం చేయడమే జరిగితే, దాని స్థానాన్ని ఏది ఆక్రమించుకొనగలదన్న దూరదృష్టి లేనివారే ఇట్టి నిరాశా, నిస్పృహలతో కూడిన సూచన చేస్తున్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపట్ల నమ్మకాన్ని కోల్పోయిన వారిలో శ్రీ శశిభూషణ్ మొదటివారు కారు, చివరివారు కూడా కాకపోవచ్చు. మన దేశంలోనే కాదు. పెక్కు అన్యదేశాలలో సయితం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకం లేనివారు రకరకాల పీర్లతో "ప్రజాస్వామ్యం"పై విభిన్న ప్రయోగాలను చేయడం జరిగింది. ఉదాహరణకు, ఇండొనీసియాలో ప్రెసిడెంట్ సుకర్నో "గైడెడ్ డెమోక్రసీ"ని కొంతకాలం నడిపించాడు. ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ పాకిస్తాన్‌లో కొంతకాలం "బేసిక్ డెమోక్రసీ"ని నెలకొల్పాడు. నేపాల్‌లో రాజు మహేంద్ర కొంతకాలం "పంచాయత్ డెమోక్రసీ"ని నిర్వహించాడు, ఇట్టివే మరెన్నో ప్రయోగాలు ప్రపంచంలో జరిగాయి. కాని, వీటికి పట్టిన దురవస్థ మనం ఎరిగినదే. కాగా, కమ్యూనిస్టు దేశాలలో "పీపుల్స్‌డెమోక్రసీ" పేరుతో నడుస్తున్న వ్యవస్థ కూడా మనకు తెలిసినదే. ఇవన్నీ ప్రచ్ఛన్న నియంతృత్వాలు తప్ప వేరు కావు.

వీటిలో ఏ విధమైన "ప్రజాస్వామ్యాన్ని", లేదా "ప్రచ్ఛన్న నియంతృత్వాన్ని" శ్రీ శశిభూషణ్ కోరుతున్నారో తెలియడంలేదు. కాని ఇటీవల ఆయన చేసిన ప్రకటనలను బట్టి ఆయన కోరుతున్న "పరిమిత నియంతృత్వం" స్వరూపం స్థూలంగా ఇది:

ప్రస్తుతపు పార్లమెంటరీ వ్యవస్థ ఇలాగే వుండాలి. అయితే, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పార్లమెంటు నుంచి ఇప్పటికంటె విశేషంగా అధికారాలను కోరాలి. స్వీకరించాలి. వాటిని నిర్దాక్షిణ్యంగా వినియోగించాలి. దేశంలో ఇరవై వేలమంది నక్సలైట్లు జైళ్లలో మగ్గుతున్నారుకాని, కనీసం ఇరవై మంది బ్లాక్ మార్కెటీర్లను, దొంగ రవాణా దార్లను, కల్తీదార్లను మన ప్రభుత్వం అరెస్టు చేయలేదు. ఇట్టివారిని అరెస్టుచేసి, విచారణ లేకుండా జైళ్ళలో నిర్బంధించి వుంచడానికి పార్లమెంటు ప్రత్యేక శాసనం చేయాలి. అన్నట్టు, ఇదే సమయంలో "పీపుల్స్ కోర్టులను, సూపర్ పీపుల్స్ కోర్టులను" కూడా నెలకొల్పాలి.

ఈ ధోరణిలో శ్రీ శశిభూషణ్ తన "పరిమిత నియంతృత్వాన్ని" వర్ణిస్తున్నారు. శ్రీమతి గాంధి పట్ల ఆయనకు పూర్తి విశ్వాసం వున్నట్లు తోస్తుంది. కనుకనే ఆమె "పరిమితనియంత"గా వ్యవహరించాలని ఆయన కోరుతున్నారు. ఆయన విశ్వాసం సమర్థనీయమైనదే. అందువల్లనే శ్రీమతి గాంధి ఆయన సూచనను తిరస్కరించారు. ప్రజాస్వామ్యాన్ని కొనసాగించడానికే తమ కృతనిశ్చయాన్ని ఆమె ఉద్ఘాటించారు.

నియంతృత్వంవల్ల సమస్యలు మంత్రదండంతోవలె పరిష్కారం కాబోవు. పైగా, అవి మరింత జటిలమవుతాయి. నియంతృత్వానికి అర్థం—శ్రీమతి గాంధి మొన్న ఢిల్లీలో హెచ్చరించినట్టు—పార్లమెంటు లేకపోవడం, పత్రికాస్వాతంత్ర్యం లేకపోవడం, ప్రతిపక్షం లేకపోవడం. అవి లేని ఇండియాను తాను కోరడంలేదని ఆమె స్పష్టం చేయడం ఎంతైనా హర్షించదగింది.

ప్రజాస్వామ్యం పట్ల శ్రీమతి గాంధికి ప్రగాఢ విశ్వాసం వుండవచ్చు. కాని, ఆమె స్థానంలో మరొకరు అధికారానికి రాకూడదా? నేటి కాంగ్రెసు స్థానంలో మరొక పార్టీ అధికారానికి రాకూడదా? అట్టి పరిస్థితులలో "పరిమిత నియంతృత్వం" "పూర్తి నియంతృత్వం" కాబోదని హామీ ఎవరిస్తగలరు? నియంతృత్వం ఒకసారి నెలకొన్న తర్వాత అది తన్నుతాను రద్దు చేసుకోగోరుతుందని ఆశించగలమా?

ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న దురవస్థలకు ప్రభుత్వం చేతిలో అధికారాలు లేకపోవడం కాదు, శాసనాలు లేకపోవడం కాదు. వాటిని సమర్థంగా, దక్షతతో వినియోగించ లేకపోవడమే, దేశంలో నైతికపు విలువలు భ్రష్టమైపోవడమే, స్వార్థమే పరమార్థంగా చెలామణీ కావడమే. నియంతృత్వం నెలకొన్నంత మాత్రాన ఈ పరిస్థితులు మారబోవు. ఒకవ్యక్తి నియంత అయినంత మాత్రాన అతడు నీతిపరుడు, సమర్థుడు కాగలడన్న హామీలేదు. నేడు దేశానికి కావలసింది నైతిక పునరుజ్జీవనం, పరిపాలనా సామర్థ్యం.

ఆఫ్ఘన్ మాజీ ప్రభుత్వ నాయకుల విచారణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11— అధికారం నుంచి తొలగింపబడిన ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వ సభ్యులు ముగ్గురిపై అవినీతి ఆరోపణలపై విచారణ జరుపుతున్నట్టు రెడియో టెలిగ్రామ్‌వల్ల తెలుస్తున్నది. వీటిలో ప్రధాని మహమ్మద్ మసీక్‌కూడా వున్నారు.

"రాష్ట్ర విభజన వరకు పెన్షన్ అక్కరలేదు"

కేంద్ర హోం మంత్రికి శ్రీ తెన్నేటి లేఖ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 11— ఆంధ్రప్రదేశ్‌ను ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలుగా విభజించడానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాని, హోమ్ మంత్రి ప్రకటించిన తరువాతనే, స్వాతంత్ర్యయోధుల పెన్షన్ పథకం కింద తనకు నెలకు 200 రూపాయల చొప్పున ఇచ్చిన పెన్షన్‌ను తీసుకోగలనని ప్రత్యేకాంధ్ర ఉద్యమ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం కేంద్ర హోమ్‌శాఖ సెట్ మంత్రి శ్రీ కె. సి. పంత్‌కు వ్రాసిన లేఖలో తెలియజేశారు.

పెన్షన్ మంజూరు చేసినట్లు కేంద్ర హోమ్ శాఖ నుంచి గత జూలై 28 వ తేదీన ఒక లేఖ వచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌ను విభజించాలన్న సరియైన నిర్ణయం చేయకుండా రాష్ట్రపతి పాలనను పొడిగించడం ప్రధాన మంత్రి రాజనీతిజ్ఞతకు చిహ్నం కాని ప్రత్యేకాంధ్ర నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ గొట్టి లక్ష్మన్న నేడు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. పరిష్కారం కోసంగాని, వేచి వుండడానికిగాని ప్రధాని చేస్తున్న ప్రయత్నాలు అత్యంతంగా మినహా మరేమీ కావని వారా ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని అత్యధిక ప్రజల కోర్కెలకు అనుగుణంగా రాష్ట్ర విభజనకు అంగీకరించి, దేశంలోని ఈ ప్రాంతంలోని ప్రజలలో శాంతి నెలకొల్పాలని ఆ ఇద్దరు నాయకులు పార్లమెంటు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

"వర్ధమాన దేశాల ఆర్థిక ప్రగతికి సమష్టి వ్యూహం"

రూపొందించడానికి ఇండియా చొరవ చూపాలని మంత్రి శ్రీ ఛటోపాధ్యాయ సూచన

మద్రాసు, ఆగస్టు 11— ప్రపంచవ్యాపితంగా నేడు రగులుతున్న నూతన ఆర్థిక, వాణ్యి సంబంధాలవల్ల ఎదురౌతున్న సమస్యను ఎదుర్కొనాలంటే ఇతర వర్ధమాన దేశాలతో కలసి ఇండియా ఆర్థికపరమైన సమష్టి వ్యూహాన్ని రూపొందించవలసి వుంటుందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ ఛటోపాధ్యాయ నేడిక్కడ చెప్పారు.

హిందూస్తాన్ వాణిజ్య మండలి సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ శ్రీ ఛటోపాధ్యాయ, తూర్పు యూరప్, ఎట్సిమాసియా, ఆఫ్రికా లలో విదేశాలతో ద్వైపాక్షిక వాణిజ్యపు ఏర్పాట్ల గురించి కూడా శ్రద్ధగా పరిశీలించవలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు.

జపాన్ తరవ్వీ "మేన్" విధానను పెంచిన పరిణామంగా దక్షిణాసియా, ఆగ్నేయాసియాలలో మన ఎగుమతులకు గల అవకాశాలను మొత్తంగా పరిశీలించవలసి వుందని అన్నారు.

ప్రపంచం నేడు ఇరుపాక్షిక ఒప్పందాల యుగంవైపుగా పురోగమిస్తున్నదని, అందువల్లనే మనం మన ఎగుమతుల విధానాన్ని సరికొత్తగా పునః పరిశీలించుకోవలసి వున్నదని అన్నారు.

యూరప్ కామన్ మార్కెట్ గురించి మాట్లాడుతూ శ్రీ ఛటోపాధ్యాయ, తూర్పు ఎట్సిమా యూరప్‌లని పంపన్నదేశాల అనేక ప్రయోజనాలను అమెరికా, జపాన్‌ల నుంచి కాపాడుకుని పోషించుకోవడానికి ఏర్పడిన దన్న సంగతి మనం మరచిపోరాదని అన్నారు.

అలాగే వర్ధమాన దేశాలుకూడా తమ మధ్య వర్తకాలు సంబంధాలు ఏర్పాటు చేసుకొని, తమ ప్రయోజనాలను కాపాడుకుని, వృద్ధి చేసుకోవాలని అన్నారు.

పొదుపు అవసరం

దేశం నేడున్న ఆర్థిక దుస్థితిలో ద్రవ్యోల్బణం వత్తిడులను అధిగమించాలంటే ఆర్థిక పరమైన దుబారాను కచ్చితంగా తగ్గించుకొని క్రమశిక్షణతో మెలగాలని, "ఉత్పత్తి చేయడమో లేదా వాకనం కావడమో" అన్నది సూత్రంగా వుండాలని శ్రీ ఛటోపాధ్యాయ అన్నారు.

"కష్టించకుండా, కన్నీళ్లు కారకుండా పోవలిసిం నిర్మాణం అన్నది కేవలం ఊహా జనితమైన కల్పనాభావం అని, ఈ ధోరణి నుంచి మనం విముక్తులం కావాలని ఆయన అన్నారు.

ఢిల్లీ ఎర్రకోటవద్ద "కాలనాళిక"

న్యూఢిల్లీ, ఆగస్టు 11—ఢిల్లీ ఎర్రకోట వద్ద ఆగస్టు 15 వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఒక "కాలనాళిక"ను "టైమ్ క్యాప్సూల్"ను ప్రతిష్ఠిస్తారు.

1947 ఆగస్టు 15 నుంచి 1972 ఆగస్టు 15 వరకు భారత చరిత్ర ముఖ్య ఘట్టాలను వివరించే రికార్డు ఇందులో వుంటుంది.

పాదయాత్ర

విజయవాడ, ఆగస్టు 11— చేరపూడికి చెందిన శ్రీ గడే సీతారామయ్య ఎనిమిదవ తేదీనుంచి గుంటూరు జిల్లా రేపల్లెనుంచి పాదయాత్రను ప్రారంభించారు.

వీరు ఆంధ్రప్రదేశ్ అంతటా ఆరు నెలలో తిరిగి రావలెనని అనుకుంటున్నారు.

వర్ధమాన దేశాలతో కామన్ మార్కెట్ వాణిజ్యం

న్యాయసమ్మతమైన ప్రాతిపదికపై ఏర్పాట్లు జరగగలవని కామన్వెల్తు సభ ఆశాభావం

అట్టావా, ఆగస్టు 11— యూరప్ కామన్ మార్కెట్‌కు, వర్ధమాన దేశాలకు మధ్య త్వరలో జరగనున్న సంప్రతింపులు, న్యాయసమ్మతమైన, సమర్థనీయమైన వాణిజ్యం ఏర్పాట్లకు దారితీయ గలవన్న ఆశాభావాన్ని కామన్వెల్తు ప్రధానుల శిఖరాగ్ర సభ విన్న వ్యక్తం చేసింది.

తొమ్మిది రోజులుగా ఇక్కడ జరుగుతున్న ఈ శిఖరాగ్రసభ విన్నటితో ముగిసింది. ఈ సందర్భంగా వెలువడిన సంయుక్త ప్రకటనలో పై విషయం వుంది.

తమకూ, విస్తృతమైన తొమ్మిదిదేశాల కామన్ మార్కెట్‌కు మధ్య సమాన ప్రాయాలో, శాశ్వత సంబంధాలకు కామన్ మార్కెట్ నూచించిన ప్రతిపాదనలు ప్రాతిపదికలు కాకూడదని వర్ధమాన దేశాలు తమ అభిప్రాయాన్ని పునరుద్ఘాటించాయని ప్రకటనలో వుంది.

వచ్చే సెప్టెంబరులో టోక్యోలో జరగనున్న ప్రపంచవాణిజ్యం చర్చలు ప్రపంచ వ్యాపితంగా వాణిజ్యం పెరుగుదలకు దోహదపడగలదని. ముఖ్యంగా వర్ధమాన దేశాల అవసరాలను అది దృష్టిలో పెట్టుకొనగలదన్న ఆశాభావం అందులో వుంది.

కామన్వెల్తు ఏర్పించిన రాయితీలు ఇక మీదట కూడా కామన్వెల్తు సభ్యదేశాలకు ముఖ్యమైన ప్రయోజనాలు చేకూర్చగలవని శిఖరాగ్రసభ అభిప్రాయపడింది.

అంతర్జాతీయ ద్రవ్య వనరుల గురించి "21 దేశాల కమిటీ" కృషిని సమీక్షించింది. ద్రవ్యసంక్షోభం గురించి చర్చించింది.

సాధ్యమైనంత త్వరలో నూతనమైన సుస్థిర ద్రవ్యవ్యవస్థ నెలకొనవలసిన తన అవసరాన్ని సభ గుర్తించింది.

రొడీసియా సమస్య

రొడీసియా పరిస్థితిపై సభ ఆందోళన వ్యక్తంచేస్తూ, ఏ మాత్రం పరిష్కారం కాకుండా వున్నందువల్ల రాజన్న పరిణామాలు గురించి హెచ్చరించింది.

"రొడీసియా పరిస్థితికి శాంతియుత పరిష్కారం అవశ్యమని, మెజారిటీ ప్రజల పాలన నెలకొనాలని అందిరూ అంగీకరించారు"ని ప్రకటనలో వుంది.

ముల్కీ సంక్షోభం పరిష్కార మార్గం

శ్రీ కొండా లక్ష్మణ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11— దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించిన తరువాతనే ముల్కీ సంక్షోభానికి పరిష్కారం సాధ్యమని ప్రత్యేక తెలంగాణా నాయకుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేడు సూచనప్రాయంగా చెప్పారు.

ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ అన్ని రాజకీయ పక్షాలను, వివాదాలను ప్రక్కనబెట్టి ప్రస్తుత సంక్షోభాన్ని అధిగమించడానికి జాతీయభావంతో, మానవతా దృక్పథితో కృషి చేయాలని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన ప్రధాన ప్రయోజనం నెరవేరిందని, అది ఇంకా ఎక్కువ కాలం త్వరితం చేయడం పట్ల కేంద్ర నాయకులు ఆలస్యం చేస్తున్నారని, ఏ మాత్రం జాప్యం జరిగినా ఎదిసిన మరింత క్షీణిస్తుందని శ్రీ లక్ష్మణ్ చెప్పారు.

స్వాతంత్ర్య రజతోత్సవాల పరిపూర్తి సందర్భంగా మహాత్మా గాంధి, శ్రీ నెహ్రూల స్మృతి ఎట్టి గౌరవార్థం ఆగస్టు 15 న విడుదల కానున్న 20 పైసల తపాలా బిళ్ళ

"వర్ధమాన దేశాల ఆర్థిక ప్రగతికి సమష్టి వ్యూహం"

రూపొందించడానికి ఇండియా చొరవ చూపాలని మంత్రి శ్రీ ఛటోపాధ్యాయ సూచన

మద్రాసు, ఆగస్టు 11— ప్రపంచవ్యాపితంగా నేడు రగులుతున్న నూతన ఆర్థిక, వాణ్యి సంబంధాలవల్ల ఎదురౌతున్న సమస్యను ఎదుర్కొనాలంటే ఇతర వర్ధమాన దేశాలతో కలసి ఇండియా ఆర్థికపరమైన సమష్టి వ్యూహాన్ని రూపొందించవలసి వుంటుందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ ఛటోపాధ్యాయ నేడిక్కడ చెప్పారు.

హిందూస్తాన్ వాణిజ్య మండలి సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ శ్రీ ఛటోపాధ్యాయ, తూర్పు యూరప్, ఎట్సిమాసియా, ఆఫ్రికా లలో విదేశాలతో ద్వైపాక్షిక వాణిజ్యపు ఏర్పాట్ల గురించి కూడా శ్రద్ధగా పరిశీలించవలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు.

జపాన్ తరవ్వీ "మేన్" విధానను పెంచిన పరిణామంగా దక్షిణాసియా, ఆగ్నేయాసియాలలో మన ఎగుమతులకు గల అవకాశాలను మొత్తంగా పరిశీలించవలసి వుందని అన్నారు.

ప్రపంచం నేడు ఇరుపాక్షిక ఒప్పందాల యుగంవైపుగా పురోగమిస్తున్నదని, అందువల్లనే మనం మన ఎగుమతుల విధానాన్ని సరికొత్తగా పునః పరిశీలించుకోవలసి వున్నదని అన్నారు.

యూరప్ కామన్ మార్కెట్ గురించి మాట్లాడుతూ శ్రీ ఛటోపాధ్యాయ, తూర్పు యూరప్ ఎట్సిమా యూరప్‌లని పంపన్నదేశాల అనేక ప్రయోజనాలను అమెరికా, జపాన్‌ల నుంచి కాపాడుకుని పోషించుకోవడానికి ఏర్పడిన దన్న సంగతి మనం మరచిపోరాదని అన్నారు.

అలాగే వర్ధమాన దేశాలుకూడా తమ మధ్య వర్తకాలు సంబంధాలు ఏర్పాటు చేసుకొని, తమ ప్రయోజనాలను కాపాడుకుని, వృద్ధి చేసుకోవాలని అన్నారు.

పొదుపు అవసరం

దేశం నేడున్న ఆర్థిక దుస్థితిలో ద్రవ్యోల్బణం వత్తిడులను అధిగమించాలంటే ఆర్థిక పరమైన దుబారాను కచ్చితంగా తగ్గించుకొని క్రమశిక్షణతో మెలగాలని, "ఉత్పత్తి చేయడమో లేదా వాకనం కావడమో" అన్నది సూత్రంగా వుండాలని శ్రీ ఛటోపాధ్యాయ అన్నారు.

"కష్టించకుండా, కన్నీళ్లు కారకుండా పోవలిసిం నిర్మాణం అన్నది కేవలం ఊహా జనితమైన కల్పనాభావం అని, ఈ ధోరణి నుంచి మనం విముక్తులం కావాలని ఆయన అన్నారు.

ప్రత్యేకరంగంద్వారా పట్టణాభివృద్ధి కృషి

ప్లానింగ్ కమిషన్‌ను కోరినట్టు కేంద్ర మంత్రి శ్రీ భోలాపస్వాన్‌శాస్త్రి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 11— "దేశంలోని పట్టణాల సర్వతోముఖాభివృద్ధి"ని సాధించడానికి వచ్చే ఎండవస్త ప్రణాళికలో ప్రత్యేక రంగం రూపొందించాలని ప్లానింగ్ కమిషన్‌ను కోరినట్టు కేంద్ర వసతులు, గృహ నిర్మాణ శాఖమంత్రి శ్రీ భోలా పస్వాన్ శాస్త్రి వెల్లడించారు.

అఖిల భారత మేయర్ల కౌన్సిల్ తొమ్మిదవ సమావేశాలు అధ్యక్షత వహించిన పట్టణ ప్రాంతాలలో మురికి వాడల నిర్మూలన కార్యక్రమాల నిమిత్తం 15 కోట్ల రూపాయలు కేటాయించినట్టు ఆయన చెప్పారు. ఈ సమావేశాలను గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రారంభించారు

గతసంవత్సరం ప్రారంభించిన పథకం క్రింద మొదటి దశలో 11 మెట్రోపాలిటన్ పట్టణాలలో 15 కోట్లు వ్యయం చేస్తారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రోత్సాహం అనేది వున్నదని, మరి తొమ్మిది పట్టణాలలో కార్యక్రమం నిర్వహించడానికి 11.84 కోటు కేటాయించడం జరిగిందని శ్రీపస్వాన్ చెప్పారు.

వచ్చే ప్రణాళిక కాలంలో మరికొన్ని పట్టణాలకు ఈ పథకాన్ని విస్తరించే యోచన సంకల్పించినట్టు ఆయన పేర్కొన్నారు. దేశంలోని మున్సిపల్ కౌన్సిల్స్ తమ సహకారం అందివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వచ్చే ప్రణాళిక మరి 48 పట్టణాలకు వ్యక్తిగత ప్రణాళికలు రూపొందించవున్నట్టు ఆయన చెప్పారు.

దహ్యాభాయ్ పటేల్ మృతి

(1 వ పేజీ తరువాయి)

టికి ముందు అమెరికానుంచి విమానంలో ఇక్కడికు వచ్చిన శ్రీ గౌతమ్ అంత్యక్రియలు నిర్వహించారు.

ప్రధాని శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, ఆగస్టు 11— శ్రీ దహ్యాభాయ్ ఎచెల్ మృతిపట్ల తమ గాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ప్రధాని శ్రీమతి గాంధి సందేశం పంపించారు.

దహ్యాభాయ్ పటేల్ సోదరి కుమారి మనిబెన్ పటేల్‌కు పంపించిన సందేశంలో "విచారకరమైన ఈ వార్త విని దిగ్భ్రాంతి చెందాను. ఎంతో విచారించాను. శ్రీ దహ్యాభాయ్ పటేల్ తమ జీవితాంతంవరకు దేశం కొసం దీక్షతో, సామర్థ్యంతో కృషిచేశారు. పార్లమెంటులో పాతమిత్రుని కోల్పోయాము" అని తెలియజేశారు.

"మీకు, మిగిలిన కుటుంబ సభ్యులకు గాఢసానుభూతి తెలియజేస్తున్నాను."

రాష్ట్రపతి సంతాపం

శ్రీ దహ్యాభాయ్ మృతిపట్ల రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తమ గాఢసంతాపాన్ని తెలియజేశారు. దేశంకోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన దేశభక్తుడు, పార్లమెంటేరియన్ అని రాష్ట్రపతి అయిన స్మృతికి శ్రద్ధాంజలి ఘటించారు.

ఉపరాష్ట్రపతి గిరన్నుడుకు పంపించిన సందేశంలో శ్రీ దహ్యాభాయ్ పటేల్ మరణించారన్న వార్త విని ఎంతో విచారించానని తెలియజేశారు.

జీవిత సంగ్రహం

శ్రీ దహ్యాభాయ్ పటేల్ మృతి చెందడంతో స్వాతంత్ర్యోద్యమ రాజ్యసభలో తన గొప్ప ప్రతినిధిని కోల్పోయింది. 1958 నుంచి శ్రీ పటేల్ రాజ్యసభ సభ్యులు

1905 నవంబరు 28 వ తేదీన అజుసజ్జిలో జన్మించారు. మొదట కాంగ్రెసువాదులో పనిచేశారు. తరువాత 1960 లో స్వతంత్ర పార్టీలో చేరారు.

1942 క్విట్ ఇండియా ఉద్యమంలో శ్రీ దహ్యాభాయ్ చురుకుగా పాల్గొన్నారు. రెండు సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించారు. మహాత్మా గాంధి, తన తండ్రి వల్లభాయ్ పటేల్‌తో సహా ఇతర కాంగ్రెసు నాయకులు అరెస్టు అయినప్పుడు కాంగ్రెసు వార్డు కార్యాలయంగా పని చేసింది.

న్యాయవాది కావాలన్న తండ్రి కోర్కెను లెక్కచేయక, ఇన్సూరెన్స్ ఏజెంటుగా జీవితం ప్రారంభించారు.

వారసత్వానికి తన కుమారుడు తన అడుగుజాడలలో పయనించి. బ్రిటన్‌లో న్యాయశాస్త్రం అభ్యసించాలని నిర్ణయించి పటేల్ కోర్కె. కాని, 1920 లో మహాత్మా గాంధి ఇచ్చిన సహాయ నిరాకరణ ఉద్యమం పిలుపు విని, యువకుడైన దహ్యాభాయ్ పటేల్, న్యాయశాస్త్రం చదవాలన్న కోర్కె వదిలివేసి, అహమ్మదాబాద్ వద్ద గాంధిజీ స్థాపించిన జాతీయ విద్యాలయం గుజరాత్ విద్యా పీఠం నుంచి బి. ఎ. డిగ్రీ తీసుకొన్నారు.

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ సభ్యుడుగా ఆయన ప్రజాసేవ ప్రారంభించి త్వరలోనే కార్పొరేషన్‌లోని కాంగ్రెసువార్డు నాయకుడయ్యారు. 1954 లో ఆయన బొంబాయి మేయరుగా ఎన్నికయ్యారు. ఒకవారి ఏం ఎంపికని ఆయన పెద్దలందరి పరిశీలనకు ఎదేర్ అలంకరించారు.

1958 లో రాజ్యసభకు ఎన్నిక కావడంతో దేశ రాజకీయాలలో ప్రవేశించారు. 1961 లోను, 1970 లోను ఎరిగి ఆయన రాజ్యసభకు ఎన్నికయ్యారు పార్లమెంటులో స్వతంత్ర వార్డు పార్టీగాను రాజ్యసభలో వార్డు నాయకుడుగాను ఆయన ఎన్నికైనారు.

పంచదారపై కర్మాగారాలలో, విద్యా సంస్థలలో ఎన్నికచేసిన పదకొండు విద్యా మండలిలో శ్రీ పటేల్‌కు సమ్మిళిత సంబంధం వుంది. ఆ మండలి వైస్-ఛైర్మన్‌గా 1954 నుంచి 1957 వరకు మూడు సంవత్సరాలపాటు ఎన్నికైనారు. కొద్ది కాలం వైస్-చాన్సలర్‌గా కూడా ఎన్నికైనారు.

1968 లో చురుకుగా రాజకీయాలలో పాల్గొనడంతో ఆ మండలి బాధ్యతలను వదిలిపెట్టారు. మహా గుజరాత్ ఆందోళన సందర్భంగా తన భార్య శ్రీమతి జాయమతి పటేల్‌తో కలసి అరెస్టుఅయ్యారు.

1969 లో భారత ప్లానింగ్ కమిషన్ సభ్యులుగా శ్రీ పటేల్ ఎన్నికై జర్మనీ, బెల్జియం సందర్శించారు. 1969, 1967 లో బాంకాక్ వద్ద జరిగిన ఆసియా పార్లమెంటరీ యూనియన్‌లో భారత ప్రతినిధిగా పాల్గొన్నారు

యూరోప్ తూర్పు ఆఫ్రికా దేశాలు ఎన్నో దర్శించి ప్రాసిన గ్రంథాలతో సహా ఆయన అనేక గ్రంథాలు వ్రాశారు. పార్లమెంటులో ఆయన ప్రసంగాలను కరపత్రాలుగా ప్రచురించారు.

జమ్మూ ప్రాంతంలో వరద బీభత్సం

ఏడుగురి దుర్మరణం

జమ్మూ, ఆగస్టు 11— జమ్మూ ప్రాంతంలో వరదలవల్ల, వానల వల్ల తనివిపోయినవారి సంఖ్య ఏడుకు పెరిగినట్లు అధికార సమాచారాన్నిబట్టి విన్న తెలిసింది.

చెనాబ్, తావి, పూంచ్ నదుల వరదలలో ముగ్గురు వ్యక్తులు కొట్టుకుపోయారు. మరి నలుగురు ఇళ్ళు కూలడం వల్ల చనిపోయారు.

జమ్మూ ప్రాంతంలో ఏయ్యి ఇళ్ళకు పైగా మాయిపోయినట్టు అంచనా వేస్తున్నారు.

తావిలో వరదలవల్ల పడిన గండ్లను పెద్ద సంఖ్యలో సైనికులు, పౌరులు మరమ్మతులు చేస్తున్నారు.

వరదలలో అనేక పశువులు కొట్టుకుపోయినట్టు సమాచారంవల్ల తెలుస్తున్నది. చెనాబ్ నది వరదలో పాకిస్తాన్ ప్రాంతంలోకి కలసి కొట్టుకుపోవడంవల్ల విపరీతమైన నష్టం సంభవించినట్టు తెలుస్తున్నది.

ఆహార ధాన్యాల టోకు వ్యాపారం

జాతీయ సంస్థ సలహా

న్యూఢిల్లీ, ఆగస్టు 11— ఆహార ధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనం చర్య జరుపుతూ కాలాంతరం ధాన్యం బ్రాహ్మణ్యేంట్ ప్రభుత్వం మార్కెట్ చరకు దగ్గరగా పెంచాలని ఆర్థిక విషయాల జాతీయ పరిశోధన మండలి సూచించింది.

పెసలుదాటుకల ధరపరల పథకం ధరలను దిగుమతి వారిగా తగ్గుబడిపడిపోకుండా ఆపడానికి అవకాశం కల్పించగలదని ఈ మండలి అభిప్రాయపడింది.

వస్త్రాల ధరల పెంపుదలపట్ల కాంగ్రెస్ ఎం.పి. నిరసన

న్యూఢిల్లీ, ఆగస్టు 11— వస్త్రాల ధరలను 30-35 శాతానికి పెంచాలని జాతీయ టెక్స్‌టైల్ కార్పొరేషన్ తీసుకున్న నిర్ణయంపట్ల కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వాయలార్ రవి నిన్న లోక్‌సభలో మాట్లాడుతూ నిరసన తెలిపారు.

సభాపతి అనుమతితో సమస్యను ప్రస్తావిస్తూ శ్రీ రవి, 1972 నవంబరునాటి ధరల నాయిన వస్త్రాల ధరలను తగ్గించేటట్టు చేయగలనని వాణిజ్య శాఖ మంత్రి సభవారికి ఇచ్చిన హామీకి ఇది పూర్తి విరుద్ధమైన పరిణామమని అన్నారు.

ఈ విషయంలో ప్రభుత్వానికి తాను తన దగ్గరనున్న ప్రభుత్వ రంగం కార్పొరేషన్ అధ్యక్షుడే చెప్పారని, త

"టోకు వ్యాపారం స్వాధీనానికి మద్దతు"

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో శ్రీ ఫకరుద్దీన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ. ఆగస్టు 10— గోధుమల టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలన్న ప్రభుత్వ విధానాన్ని గట్టిగా సమర్థించవలసిందని కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ ఫకరుద్దీన్ నేడు పార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆహార పరిస్థితిపై చర్చకు సమాధానమిస్తూ. గోధుమల ప్రొక్యూర్‌మెంట్‌లో లోపాలు జరిగినవని అంగీకరించాడు.

క్వింటాలు రు 76 లుగా ప్రొక్యూర్‌మెంట్ రేటును నియమించిన వలిలంగా మొదటి ఎంటకాలంలో ప్రొక్యూర్‌మెంట్ ఎడిపోయిందన్న విమర్శను ఆయన ఖండించాడు.

గోధుమల ప్రొక్యూర్‌మెంట్ రేటును ఇక పెంచేతవకాశంలేదని ఆయన స్పష్టం చేశాడు

గోధుమల టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకొంటున్నట్టు ప్రకటించిన సమయంలో ప్రకటించి వుండకపోతే పరిస్థితి మరింత కమమించి వుండేదని. నేడు సమావేశంలో పాల్గొన్నవారికు ఆహార ధాన్యాలు సహేతుకమైన పరిమాణాలు లభిస్తున్నవని కూడా ఆహార మంత్రి అభిప్రాయపడ్డారు.

శ్రీ అహమద్ ప్రసంగాన్ని ముగించక ముందే శ్రీ డి.పి సింగ్‌తో సహా కొందరు సభ్యులు మంత్రి చెప్పిన సమాధానం తమకు సంతృప్తి కలగించలేదని వ్యక్తంచేశారు.

లోటు రాష్ట్రాలకు పరిహారం ఇవ్వటంపై పేపర్ లాంటి దేశాలకు గోధుమలు అక్రమంగా రవాణా అవుతున్నాయని నేటి చర్చలో పాల్గొన్న సభ్యులు ఆరోపించారు.

మూడు నెలలలో న్యూస్‌ప్రింట్ పరిస్థితి మెరుగుపడగలదట

ప్రభుత్వ వాణిజ్య సంస్థ చెర్మన్ ప్రకటన

న్యూఢిల్లీ. ఆగస్టు 11— వచ్చేమూడు నెలలలో న్యూస్‌ప్రింట్ పరిస్థితి మెరుగు పడగలదన్న ఆశాభావాన్ని ప్రభుత్వ వాణిజ్య సంస్థ చెర్మన్ శ్రీ పరేఖ్ వ్యక్తంచేశారు.

1973 అక్టోబరు-డిసెంబరు కాలంలో నెలకు 20 వేల టన్నుల కొటా లభ్యం కాగలదని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌నుంచి 20 వేల టన్నులు సహా మొత్తం 140 వేల టన్నుల న్యూస్‌ప్రింట్ దిగుమతి చేసుకొనగలమని ఆయన చెప్పారు.

1973 ఆఖరి మూడు నెలలలో న్యూస్‌ప్రింట్ అవసరాలు. సరఫరాల మధ్య గల తేడా తగ్గిస్తాగలదని ఆయనఅన్నాడు 1974 జనవరి-మార్చి నెలల మధ్య తిరిగి న్యూస్‌ప్రింట్ ఎంబర్గో తలెత్తవచ్చునని అయితే దాన్ని నివారించడానికి ఎర్పాటు గైకొనగల మని శ్రీ పరేఖ్ వెల్లడించాడు.

ప్రభుత్వ వాణిజ్య సంస్థ ప్రతినిధివర్గం వచ్చే నెలలో సోవియట్ యూనియన్ పంపర్శించనుంది. అప్పుడు మనకు అవసరమైన రెండు లక్షల టన్నుల న్యూస్‌ప్రింట్‌ను అక్కడినుంచి కొనుగోలు చేయడానికి కృషి చేయగలమని ఆయన వివరించాడు.

ఇండియా గట్టిగా కోరితే మరి 7 వేల టన్నుల న్యూస్‌ప్రింట్

బంగ్లా అధికారుల వెల్లడి

ఢాకా. ఆగస్టు 11— ఇండియా గట్టిగా కోరినట్లయితే మరి ఎడు వేల టన్నుల న్యూస్‌ప్రింట్ సరఫరా చేసి సహాయపడగలమని బంగ్లాదేశ్ అధికారులు నేడు చెప్పారు

ఇండియా. బంగ్లాదేశ్ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం 1973-74 లో ఇండియా 10 వేల టన్నుల న్యూస్‌ప్రింట్ బంగ్లాదేశ్ సరఫరా చేసుంది. ఇండియా గట్టిగా కోరిన ఎడలో మరి ఎడు వేల టన్నుల న్యూస్‌ప్రింట్ సరఫరాచేసి వుండే వారమని వారు చెప్పారు.

కడచిన నెలలో ఢాకాలో జరిగిన చర్చలలో భారత వాణిజ్య ప్రతినిధివర్గం హెచ్చు న్యూస్‌ప్రింట్ కోరలేదని ఆయన పేర్కొన్నాడు. అందువల్ల న్యూస్‌ప్రింట్‌ను ఇతర దేశాలకు మళ్ళించడం జరిగిందని కూడా ఆ వర్గాలవారు వివరించారు.

స్వాతంత్ర్య దినోత్సవ సంచికలకు హెచ్చు న్యూస్‌ప్రింట్

కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ. ఆగస్టు 11 — స్వాతంత్ర్య దినోత్సవ సంచికలకు మామూలుకంటె అదనంగా నాలుగు పేజీలు ప్రచురించడానికి వీలుగా అదనంగా న్యూస్‌ప్రింట్ కేటాయించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

అదనంగా ఇచ్చే న్యూస్‌ప్రింట్ దిగుమతి చేసుకున్నదేనని ఈదుకు మొత్తం 300 టన్నుల మేరకు న్యూస్‌ప్రింట్ అవసరం కాగలదని అంచనా వేశారు.

ప్రత్యేక జనరంజని

విజయవాడ. ఆగస్టు 11 నిరసి భారతి విజయవాడ (బి. హైదరాబాద్ సి) కేంద్రాలనుంచి వచ్చే 1వ తేదీ రాత్రి 8.15 నుంచి 9.00 గంటలమధ్య ప్రసారమవుతుంది. నిర్మాత శ్రీ ఎం. బాలయ్య ప్రత్యేక జనరంజని కార్యక్రమం సమర్పిస్తారు

ఆంధ్రులచే తెలంగాణా ప్రాంతీయుల దోపిడీ

ఎన్. జి. ఓల సంఘం అధ్యక్షుని ఆరోపణ

హైదరాబాద్ ఆగస్టు 11— తెలంగాణా వారు ఆంధ్రులను కాని. ఆంధ్రవారు తెలంగాణావారిని కాని దోచుకొనలేదని ప్రాంతీయ సంఘం చెయిర్మన్ చేసిన వాదనపట్ల తెలంగాణా ఎన్. జి. ఓల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి విస్మయం వెల్లడించాడు.

కర్నూలు జిల్లా జనగానపల్లి వద్ద అన్న యన శిబిరంలో శ్రీ రాజమల్లు చేసిన ప్రసంగాన్ని ఆయన ప్రస్తావించాడు.

తెలంగాణా ప్రాంతాన్ని గతంలోనేకాక ఇప్పుడు కూడా ఆంధ్రులు ఉద్యోగాల విషయంలోనే కాక. రాజకీయంగా. ఆర్థికంగా. సాంఘికంగా కూడా దోచుకు తున్నారన్న అంశం తిరుగులేని వాస్తవమని ఆయన పేర్కొన్నాడు

ప్రస్తుతం రాష్ట్రపతి పాలనలో కూడా ఆంధ్రప్రాంతంనుంచి ఎస్.డి.సి లను. మున్సిఫ్ నియమించడానికు వ్యతిరేకంగా తెలంగాణాలో నియమిస్తున్నారని ఆయన అన్నాడు ఈ ఉద్యోగాలకు తెలంగాణాలో అభ్యర్థులు దొరకలేదని ఎవరూ చెప్పకూడదని ఆయన అన్నాడు.

జిల్లా జడీలు. మున్సిఫ్ మేజిస్ట్రేట్ల నియామకంలో కూడా తెలంగాణావారిని ఒక్కరిని ఎన్నిక చేయలేదని ఆయన అన్నాడు.

ఆగస్టు 15 న రాష్ట్రంలో కార్యక్రమాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్. ఆగస్టు 10 — ప్రభుత్వం ప్రకటన ప్రకారం ఆగస్టు 15వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమం ఇలా ఉంటుంది:

రాష్ట్ర రాజధానిలో పైరవడం పైమావికవడం పోలీసు దళం పరేడ్ గ్రౌండ్‌లో సమర్పించే గౌరవ వందనాన్ని గవర్నర్ స్వీకరిస్తాడు. ఆ సందర్భంలో గవర్నర్ ప్రసంగిస్తాడు

జిల్లా ప్రధాన కేంద్రాలలో జిల్లా కలెక్టర్లు ఉదయం తొమ్మిది గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. పోలీసుల గౌరవవందనం స్వీకరిస్తారు. అనంతరం కలెక్టర్లు ప్రసంగిస్తారు.

ఇతర ప్రాంతాలలో స్కూలు పిల్లలు ఉదయం జాతీయగీతాలు పాడుతూ వీధులలో ఊరేగుతారు. అనంతరం పాఠశాలలో లేదా మరే ముఖ్యమైన సెంటర్‌లో చేరి జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేయడానికి అభ్యంతరం వుండదు.

ప్రభుత్వ భవనాలు విద్యుదీకరణ ఎక్కడ జరిగాయి.

డిప్యూటీ తహసీల్‌దార్ బర్తరఫ్

అవినీతి ఆరోపణలపై

హైదరాబాద్. ఆగస్టు 11— మెదక్ జిల్లా గజ్వేల్ తాలూకా మాజీ డిప్యూటీ తహసీల్‌దార్ సిరాజుద్దీన్ అలి అవినీతి ఆరోపణలు రుజువు కావడంవల్ల ప్రభుత్వం ఆయనను ఉద్యోగంనుంచి తొలగించింది.

ఈ కేసును రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు జరిపింది.

న్యూఢిల్లీలో స్వాతంత్ర్య యోధుల మహాసభల సందర్భంగా స్వాతంత్ర్య యోధుల స్మారక చిహ్నానికి ప్రధాని ఇందిరా గాంధి పుష్పాంజలి సమర్పిస్తున్నప్పటి ఫొటో

చీఫ్ జస్టిస్ నియామకంలో ప్రభుత్వం గైకొన్న చర్య

తన అభిప్రాయాలను మన్నించనివారిపై పగ తీర్చుకొనే ధోరణిలో వున్నదని షా విమర్శ

న్యూఢిల్లీ. ఆగస్టు 11— సుప్రీంకోర్టు లోని ముగ్గురు న్యాయమూర్తులను కాదని జూనియర్ న్యాయమూర్తిని ప్రధాన న్యాయమూర్తి పదవికి నియమించడం. ప్రభుత్వ చర్యలను ఆమోదించని వారిపట్ల అసమ్మతి చూపుతామని చెప్పడమేనని మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ జె షా నేడిక్కడ పేర్కొన్నాడు.

న్యాయ వ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తిపై ఇక్కడ జరుగుతున్న అభిప్రాయ న్యాయవాదుల సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ ఒక న్యాయమూర్తి రాజకీయ నాయకుల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా. కేసులను నిర్ణయిస్తే ప్రభుత్వం పైరవాలాటికి అయన గురికావనీ వస్తుందని ప్రభుత్వం కనబరచిన విధానం వల్ల లేటతెల్లమవుతున్నదని ఆయన అన్నారు

సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘం నిర్వహిస్తున్న రెండు రోజుల సదస్సుకు దేశం నలమూలలనుంచి ఎదు వందలమంది ప్రతినిధులు హాజరవుతున్నారు.

ప్రారంభోత్సవ సభకు శ్రీ ఎమ్. సి. సెతల్‌వాడ్ అధ్యక్షత వహించారు.

సదస్సుకు మహారాష్ట్రనుంచే 60 మంది ప్రతినిధులు వచ్చారు హిమాచల్ ప్రదేశ్ నుంచి అయిదుగురు మాత్రం వచ్చారు.

"లా కమిషన్ పొరపాటు"

సుప్రీంకోర్టు లేదా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామకంలో సీనియారిటీ ఒక్కటే ప్రాధాన్యం వహించరాదని విపాకిపాన్ సమావేశం వచ్చే సోమవారంనాడు గాంధిభవన్‌లో పౌర సభను ఎర్పాటు చేసింది.

సమావేశం కార్యదర్శి శ్రీ పై. వెంకట రెడ్డి ఈ విషయం నేడిక్కడ ప్రకటించారు. మాజీ రవాణా శాఖ మంత్రి శ్రీ కె ప్రభాకరరెడ్డి మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

జాతీయం చేసిన బ్యాంకులు వ్యవసాయరంగానికి కలిగినన్ను పరపతి సౌకర్యాలను గురించి తీవ్ర దుర్భిక్షపరిస్థితి పాత బకాయిల వసూళ్ళను గురించి కూడా సమావేశం చర్చిస్తారు.

"కోర్కెలకు అంగీకరించకపోతే ఆందోళన"

ప్రభుత్వానికి తెలంగాణా అబ్కారీ కంట్రాక్టర్ల హెచ్చరిక

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్. ఆగస్టు 11 — అబ్కారీ కంట్రాక్టర్ల సమయంలో 1973-74వ సంవత్సరానికి ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలు కంట్రాక్టర్లకుగాని. వహకార సంఘాలకు గాని. చివరకు ప్రభుత్వానికైనా ప్రయోజనం కల్పించదు గనుక వాటిని వెంటనే రద్దు చేయవలసిన అవసరం కలదని తెలంగాణా అబ్కారీ కంట్రాక్టర్లు నేడు ఇక్కడి సమావేశమై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ఆ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించారు మొత్తంమీద కంట్రాక్టర్లు సమస్యల విషయంలో 21 తీర్మానాలను ఆమోదించారు

తమ కోర్కెలకు ప్రభుత్వం అంగీకరించకపోతే ఆందోళన ప్రారంభించగలమని ఆ సమావేశం నిర్ణయించింది.

సుమారు రెండువందల మంది ప్రతినిధులు. వందమంది కంట్రాక్టర్లు హాజరైనారు

ఆహారధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనం

ప్రభుత్వానికి రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు ఫ్రంట్ సూచన

హైదరాబాద్ ఆగస్టు 11— నిత్యావసర ఆహార ధాన్యాల టోకు వ్యాపారం ప్రభుత్వం స్వాధీనం చేసుకొనాలని. ఎట్టణాలలో తనఖాబడ్డ నారే నింగ్ అమలుజరపాలని. అన్ని గ్రామాలలో చౌక దుకాణాలను తెరవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సోషలిస్టు ఫ్రంట్ కోరింది.

మొన్న జరిగిన ఫ్రంట్ సమావేశంలో ఒక తీర్మానం చేస్తూ. ధాన్య రైతులాలు చింతపడుతు. నిత్యులు. ఇతర నిత్యజీ తావసర వస్తువులు గరిష్ట చిల్లర ధరలు నిర్ణయించాలని కోరింది

కిరోసిన్. తక్కెర. సిమెంటు. ఎరువుల పంపిణీ క్రమబద్ధం చేయాలని కూడా విడు కోరాయి

ఆహార కార్పొరేషన్ నిర్వహణ గురించి దర్యాప్తుకు ఒక సర్వాధికార సంఘాన్ని నియమించాలని దాన్ మార్కెట్లను అవి పీఠికి పాల్పడిన అధికారులను అరెస్టుచేసి జైలుకు పంపించాలని తీర్మానంలో సూచించారు.

ఆంధ్ర యూనివర్శిటీ సెనెట్ నిర్ణయంపై రిట్ దరఖాస్తు

రాష్ట్ర హైకోర్టుచే కొట్టివేత

("ఆంధ్రజ్యోతి" హైకోర్టు విలేకరి)

హైదరాబాద్ ఆగస్టు 11 — గత సంవత్సరం ఆగస్టు 28 విశ్వవిద్యాలయం సెనెట్ చేసిన రెండు తీర్మానాలను సవాలు చేస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వి. ప్రొఫెసర్ శ్రీ. ఎస్. సుబ్బారెడ్డి వేసిన రిట్ దరఖాస్తును హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి మన్నించకొట్టివేశారు.

ఆ తీర్మానాలద్వారా విశ్వవిద్యాలయంలో కొత్తగా హ్యూమన్ జెనెటిక్స్. ఫిజికల్ యాంత్రోపాలజీ కోర్సులను సృష్టించాలని కోరాలనీ తాత్కాలికంగా ఉపకులపతిగా నియమించాలని సెనెట్ నిర్ణయించింది.

ఈ నిర్ణయం చేసే అధికారం సిండికేట్‌కు అకడమిక్ కౌన్సిల్‌కు మాత్రమే వున్నది కాని సెనెట్‌కు లేదని శ్రీ సుబ్బారెడ్డి వాదన.

అయితే, సెనెట్ గైకొన్న నిర్ణయాలను సిండికేట్. అకడమిక్ కౌన్సిల్ ఆ తరువాత ధ్రువీకరించాయి

విస్తృత పరిధిలో రాజకీయ కలాపాలు

అబ్దుల్లా వివరణ

శ్రీనగర్. ఆగస్టు 11— కాశ్మీర్ పరిపాలన ఎమిటి చేసుకొన్న తరువాత ఆరు ఎనారిరికి ఏ స్థానం దక్కాలో మొత్తం దేశానికి సేవ చేసే దుకు షేక్ అబ్దుల్లా అంగీకరించాడు

ఆయన ఇక్కడి ఒక సభలో ప్రసంగిస్తూ ఆ విధంగా అన్నాడు

ఆగస్టు 16 వ తేదీ తాను ఢిల్లీ వెళ్ళగలనని. కొత్తగా తాను ప్రారంభించబోయే పని భాగంగా అక్కడి పెద్ద మంది నాకు తమ కలసుకొనగలనని కూడా అన్నాడు.

20 ఏ వత్సరాల క్రితం తనను కాశ్మీర్ ముఖ్యమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసిన సందర్భాన్ని పురస్కరించు కొని మొన్న రాత్రి ఇక్కడ పబ్లిక్ ఎంటర్ కార్యకర్తలు ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ తనను నాయకత్వం వహించవలసిందిగా మహాత్మా దీయులేగాక హిందువులలో హెచ్చుమంది చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని అట్టి యోగానికి వచ్చినట్టు చెప్పాడు.

మునిసిపాలిటీలకు గ్రాంట్లు యిస్తేనే టీచర్లకు జీతాలు

ప్రత్యేక ఖాతాల ప్రతిపాదనపై శాసనమండలి సభ్యుల అభిప్రాయం

హైదరాబాద్. ఆగస్టు 11— ప్రత్యేక ఖాతా ప్రారంభించినంతమాత్రాన ముప్పిన వారిలో అధికంగా వున్న ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు లభించగలవని భావించడం హాస్యాస్పదమని శాసనమండలి సభ్యులు శ్రీ కె. కోటేశ్వరరావు, శ్రీ పి దుర్గారావు నేడొక సంయుక్త ప్రకటనలో చేశారు

ప్రభుత్వం మూడో మూడుపాలు గ్రాంట్లు ఇచ్చినప్పుడే పథకం ఉంటుంది. కాని డబ్బులేని మునిసిపాలిటీలు ప్రత్యేక ఖాతా ప్రారంభించినంత మాత్రాన డబ్బు వస్తుందా? అని వారు ప్రశ్నించారు.

గవర్నర్ సలహాదారు శ్రీ హైమ్ ఎస్. పటేల్ విస్తృత చేసిన ప్రకటన ఉపాధ్యాయులకు ప్రమాదకర అనమార్గం పట్టించబడిందని వారు ఆరోపించారు.

సూర్య గోళంలో పేలుడు: స్కైలాబ్ వీరులచే ఫోటోగ్రాఫ్

హ్యూస్టన్. ఆగస్టు 11— మూడంతస్తుల పెద్ద మోతాదులో వున్న ఇనుప్పుముక్క ఎడాం మొట్టి న్యూక్లియర్ ఉపరితలంమీద నున్న విద్యుత్ వలయ గాలులు అంతరిక్ష నౌకలో పోటోగ్రాఫ్ తీశాడు

ఇలాంటి ప్రేలుడు ఎడాదికి రెండు లేదా వాటిలోసారి మాత్రమే సంభవిస్తుంటుంది అయితే ఇంత విపరీతంగా ఇంతకు ముందెప్పుడూ ఈ ఎరిక్షణామాన్ని అధ్యయనం చేయలేదు

రోదసీలో నిన్న వ్యోమగాములకు విశ్రాంతి దినమైనప్పటికి కెప్టెన్ విలియం. డాక్టర్ గారియట్. డాక్ లూస్మా వెంటనే పైలట్ కాక్పాగ్రాఫ్ అనే ఎరికలాన్ని నిర్వహించగలిగారు.

అన్నం సున్నం తిన్నోళ్ళమంటనే నీమూ నెత్తురూనూ మాకెందుకుంటది? మామగారివంటినిండా సారా నావంటినిండా యిప్పసారా వుంటాది. కావాలంటే కోసుకో. చూసుకో అంటాడు మీనిత్య నూతన హాస్యబాబు రాజబాబు

"ఆర్థిక స్థితి పటిష్టమైతేనే దేశంలో సుస్థిరత"

లింక్ పత్రిక ఇంటర్వ్యూలో రాష్ట్రపతి ఉద్ఘాటన

న్యూఢిల్లీ. ఆగస్టు 11— ఆర్థిక దురితి వల్ల ప్రజలలో కల్గిన అసంతృప్తి తొంగించినప్పుడు దేశంలో నిజమైన సుస్థిరత ఏర్పడుతుందని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అన్నాడు.

లింక్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అలా పేర్కొన్నాడు. ఆ పత్రిక ఇంటర్వ్యూను ప్రకటించింది

రాష్ట్రపతి శ్రీ గిరి ఇలా పేర్కొన్నాడు.

"ప్రతి ఒక్కరిలో విరాళా విస్ఫోటనాలు ఏర్పడినాయి. ప్రజల ఆర్థిక ఎరిమితి మెరుగుపర్చగలిగినపుడే ఈ విస్ఫోటనాలు తొలగించవచ్చును. జీవనోపాధికి. తగినంత ఉపాధికి పాటు పడే దుకు రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రాథమిక హక్కులను కాపాడగలిగినప్పుడే ప్రజలలో విస్ఫోటనం తొలగిపోతుంది

స్వాతంత్ర్యోద్యమం కాలంలో తాము జైళ్ళకు వెళ్ళినప్పుడు అక్కడ ప్రతి ఒక్కరికి భోజనం. పంపాదనకు ఎలా. కనీస సౌకర్యాలు వున్నందువల్ల కనీసం జైలులో జీవన పరిస్థితి బాగుపడే తాను పంతకి చూడనప్పుడు మాత్రమే తిరిగి కూడా రాష్ట్రపతి పేర్కొన్నాడు.

లక్నోలో ఇటీవల జరిగిన సభలో చేసిన ప్రసంగాన్ని లింక్ పత్రిక ప్రతినిధి ప్రస్తావించగా ఇలా అన్నాడు:

"నేను చేసిన కృషివల్ల వాంఛించిన ప్రయోజనం కల్గిందనుకు సంతోషిస్తున్నాను.

లక్నో సభలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ ఆహారధాన్యాలను అక్రమంగా విల్వచేసే వారిపైన. దాన్ మార్కెటర్లపైన కఠిన చర్యలు గైకొనాలని సూచించాడు.

వివిధ పోటీదారుల ప్రయోజనాలను కాపాడడానికి అన్ని గ్రామాలు. పట్టణాలలో పౌర సమితులను నెలకొల్పాలని ఆయన సూచించాడు.

"పన్ను వసూళ్ళే బాధ్యతలను సమితులు స్వీకరించాలి. నీతి నియమాలు లేని వ్యాపారస్థుల్ల పరిధి పెరుగకుండా ఆ సమితులు చూడాలి

"అయితే ఇటి పరిస్థితులలో మన ఉద్యమానికి సిద్ధంగా నడవరాదు

లోకో సిబ్బందితో మిశ్రా చర్చలు సమాప్తి

న్యూఢిల్లీ. ఆగస్టు 11— లోకో సిబ్బంది నాయకులతో రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా తుది చర్చలు నేటితో ముగిసాయి. ఈ చర్చలు నేటి సాయంత్రం 5.15 నుంచి 90 నిమిషాలపాటు జరిగాయి.

ఈ సమావేశానంతరం శ్రీ మిశ్రా కేంద్ర మంత్రి వర్గం ఉపసంఘం సమావేశంలో పాల్గొనడానికి వెళ్ళారు.

తాను జరిపిన చర్చల గురించి శ్రీ మిశ్రా మంత్రి వర్గం ఉప సంఘానికి వివరించగలరని అనుకుంటున్నాడు. తుది పరిష్కారంలో ఆర్థిక సమస్యకూడా ఇమిడి వున్నందువల్ల ఆయన ప్రధాని అనుమతి పొందవలసి వుంటుంది.

ADMISSION NOTIFICATION

(For 2nd BATCH)

Admissions are going on for limited seats for the following

Graduateship Engineering Courses Recognised by Government of India.

(a). A. M. I. E. :- (India). Studentship, Section A & B in Civil, Electrical, Mechanical, Chemical, Metallurgical, & Mining Engineering.

(b). I. T. E :- (India). Studentship, Section A & B in TELECOMMUNICATION ENGINEERING (AMITE).

(c). A.M. Ae. S :- (India), Part-I, II, & III (in ALL BRANCHES) in AERONAUTICAL ENGINEERING.

(d). I. E. R. E :- (U K) Section A & B in ELECTRONICS & RADIO ENGINEERING. (U. K)

(e). A M.I.I Ch E. (India). Section A & B in CHEMICAL ENGINEERING.

Note :- ALL ABOVE GRADUATESHIP COURSES i. e. (from "A" (ఎ - జ్ఞ) are RECOGNISED BY THE GOVERNMENT OF INDIA, U.P.S.C. & INDIAN UNION STATES as EQUIVALENT to B.E. or B. Sc. (Engineering) or B Tech. Engineering Degree).

(f). Graduateship Course of Automobile Engineering (Studentship, Section A & B (A. M. I. A. E.) (India).

NOTE :- POSTAL COACHING IS ALSO OFFERED FOR ALL ABOVE COURSES AND THIS INSTITUTE HAS EXCELLENT ARRANGEMENTS FOR POSTAL STUDENTS.

Admission Qualification :- S S C or H.S C. or P.U C. or Fy. Sc. or B Sc or Diploma Holders with any subjects.

Facilities Offered :- Regular MORNING / EVENING Classes for Unemployed, EMPLOYED & for SHIFTWISE students. Hostel also available.

Note :- Studentship can be arranged through this Institute in all cases.

Full Detailed Prospectus with Admission form costs Rs. 3-00 at Institute Counter and Rs. 4-00. by Money Order only

PRINCIPAL

INSTITUTE OF ENGINEERING TECHNOLOGY

43 Goya-Gate Society, R. V. Desai Road, (Pratap Nagar Road).

Opp :- Shree Mahavir Jain Vidhyalaya, BARODA-4. (Gujarat State)

జంట నగరాల వార్తలు

శ్రీ పోతుకూచి రచనా వ్యాసాంగాలకు రజతోత్సవాలు

హైదరాబాద్. ఆగస్టు 11— రచయిత శ్రీ పోతుకూచి సాంబశివరావు కథారచన ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా పెద్దేంద్రు నెలలో రజతోత్సవాలు జరపడానికి శ్రీ ఎ తుక్రపాటి అధ్యక్షతన ఒక ఉత్సవ సంఘం ఎర్పడింది.

దహ్యాభాయిపటేల్ మృతికి గవర్నర్ సంతాపం

శ్రీ దహ్యాభాయిపటేల్ మృతికి రాష్ట్ర గవర్నర్ శ్రీ బందూలాల్ దేశాయ్ గాఢ సంతాపం ప్రకటించారు.

సాలార్‌జంగ్ మ్యూజియం సిబ్బంది ఆందోళన

సాలార్‌జంగ్ మ్యూజియంలో పని చేస్తున్న 250 మంది సిబ్బంది తమ కోర్కెలు నెరవేరేవరకు క్రితోజు ఉదయం ఒక గంట పని మానివేసే కార్యక్రమాన్ని మొన్నటి నుంచి ప్రారంభించినట్లు సిబ్బంది సంఘం కార్యదర్శి శ్రీ ఎం ఖుర్షిద్‌బిన్ నేడు ప్రకటించారు.

పెన్షన్ గ్రాట్యుటీ. ఓటి. అలవెన్సు సర్వీసుల స్థిరీకరణ తదితరాలు ఉద్యోగులను తొలగించి ఎక్కడికి తీసుకొనడం మొదలైనవి వారి కోర్కెలలో ముఖ్యమైనవి.

ఉస్మానియా యూనివర్శిటీ ప్రకటన

ఉస్మానియా యూనివర్శిటీ ఒక ప్రకటనలో 1972 డిసెంబరు నెలలో పిడ్డిపేట కాలేజీలో డిగ్రీకోర్సు పార్టు-I పరీక్షను రద్దుచేయడం జరిగింది అ కాలేజీలో డిగ్రీ పరీక్షకుహాజరైన అభ్యర్థులకోసం ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు హైదరాబాద్‌లో పాయం కళాశాలలో డిగ్రీకోర్సు పార్టు I పరీక్షలను జరుపుతున్నట్టు తెలియచేసింది.

విద్యార్థుల వారోత్సవాలు

భారత స్వాతంత్ర్యం 26 వ వార్షికోత్సవాల సందర్భంగా ఈ నెల 13 వ తేదీ నుంచి 18 వరకు విద్యార్థి వారోత్సవాలు జరపడానికి సిండికేట్ ప్రణాళిక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసింది.

13వ తేదీన హైదరాబాద్ జిల్లా రైతు మహాసభ

హైదరాబాద్. ఆగస్టు 11— ఇతర సమస్యలతోపాటు వ్యవసాయానికి ఉచితం గించే విద్యుత్ శక్తి రేటు పెంపుల విషయం గురించి చర్చించడానికి హైదరాబాద్ జిల్లా కిసాన్ సమాజం వచ్చే సోమవారంనాడు గాంధిభవన్‌లో రైతు మహాసభను ఎర్పాటు చేసింది.

సమాజం కార్యదర్శి శ్రీ పై. వెంకట రెడ్డి ఈ విషయం నేడిక్కడ ప్రకటించారు. మాజీ రవాణా శాఖ మంత్రి శ్రీ కె ప్రభాకరరెడ్డి మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

క్రిమినల్ లాలో డిప్లమో కోర్సు

ప్రారంభించేందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్ణయం

హైదరాబాద్. ఆగస్టు 11— 1973-74 విద్యా సంవత్సరంనుంచి తిలక్‌రోడ్డులోని వ్యాయశాస్త్ర కళాశాలలో (సాయంకాలం) ఎల్. ఎల్. ఎం కోర్సులో 'లేబర్ లా' అదనపు బ్రాంచిని. క్రిమినల్ లాలో డిప్లమో కోర్సును ప్రారంభించడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్ణయించింది.

24వ మారిషస్‌లో ఆర్యన్ లీగ్ ప్రపంచ మహాసభ

హైదరాబాద్. ఆగస్టు 11— ఈ నెల 24 వ తేదీన మారిషస్‌లో జరిగే అంతర్జాతీయ ఆర్యన్ లీగ్ 12 వ అంతర్జాతీయ మహాసభకు దేశం మొత్తంనుంచి 600 మంది. ఆంధ్రప్రదేశ్‌నుంచి సుమారు వందమంది ప్రతినిధులు హాజరవుతారు.

వైదికధర్మ ప్రచార సార్వ సమితి అధ్యక్షులు శ్రీ వి. రామచంద్రరావు నేడిక్కడి విలేకరులతో మాట్లాడుతూ. ఆగస్టు 14వ తేదీనధారత్రప్రతినిధివర్గం అడ్డిస్ అబాబా"ఆర్యన్ లీ" బయలుదేరుతుందని అన్నారు.

ఆశోక చక్రవర్తి ఆదంతరం మొదటి సారిగా భారతీయులు విదేశాలలో జరిగే మత సభకు హాజరవుతున్నారని, ఇది అపూర్వమైనదని అన్నారు.

ఆంధ్ర విద్యార్థులకు విద్యా సౌకర్యాలు

దరఖాస్తులకు గడువు 25 వ తేదీ పొడిగింపు

హైదరాబాద్. ఆగస్టు 11— ఆంధ్ర విద్యార్థులకు మంజీరా పేటలో నూతనంగా నెలకొల్పే డిగ్రీ కళాశాలలోను. మూడు జూనియర్ కళాశాలలో దరఖాస్తులు స్వీకరించే తేదీని ఆగస్టు 25వరకు పొడిగిస్తూ. విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది

దరఖాస్తులు ఆగస్టు 20వ తేదీనుంచి జారీ చేస్తారు.

హైదరాబాద్ సమితి అధ్యక్షుల సభ

హైదరాబాద్. ఆగస్టు 11—పంచాయతీ రాజ్ సంస్థల పరిపాలనకు సంబంధించిన విషయాలు చర్చించడానికి హైదరాబాద్ జిల్లా పంచాయతీరాజ్ మండలి జిల్లాలో సమితి అధ్యక్షుల సమావేశాన్ని జిల్లాపరిషత్ హాలులో వచ్చే సోమవారంనాడు ఎర్పాటు చేసింది

జిల్లా మండలి అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కె. జగన్ మోహనరెడ్డి. శ్రీ ఎం. రామ్ రెడ్డి నేడు ఈ విషయం ప్రకటించారు.

సమస్యాత్మక

శ్రీ కామరాజ్ అధికార కాంగ్రెసులో చేరగలరా?

ఆయన ఢిల్లీ రాకపై అభిజ్ఞవర్గాల ఊహాగానం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఆగస్టు 10 — సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ కామరాజ్ ఇక్కడికి రావడంతో తమిళనాడులో అధికార కాంగ్రెసుతో సంస్థా కాంగ్రెసు కలవిపోగలదని అనుకొంటున్నారు.

కామరాజ్ లేనిదే తమిళనాడులో తమ పార్టీకి భవిష్యత్తు లేదని అధికార కాంగ్రెస్ భావిస్తున్నది. ప్రధానమంత్రి కూడా అలాగే భావిస్తున్నారు.

కడచిన నెల శ్రీ కామరాజ్‌కు ఆయన జన్మదినోత్సవం సందర్భంగా అభినందనలు సంపాదించడం తోటు మరణాడు ఆయన సమకలుపుకోవడానికి ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ మరగతంను కూడా మద్రాసు పంపాడు. ఆయన (శ్రీ కామరాజ్)ను కలుసుకొనాలన్న అభిలాష కలదని కూడా ప్రధాన మంత్రి ఆమెతో వర్తమానం పంపాడు.

శ్రీ కామరాజ్ మద్రాసు చేరేలోగనే ఒకటి, రెండు రోజులలో ప్రధాన మంత్రి శ్రీ కామరాజ్ సమావేశంకాగల అవకాశం వుంది.

ఏ ప్రాతిపదికపై ఎలా శ్రీ కామరాజ్ అధికార కాంగ్రెసులో చేరతారనేది ప్రశ్న. శ్రీ కామరాజ్ లేనిదే తమిళనాడులో డి. ఎం. కె.ను ఎన్నుడైనా ఓడించడం అన్నది అసంభవమని తమిళనాడులో కాంగ్రెసు నాయకులు భావిస్తున్నారు.

శ్రీ మోహన్ కుమార మంగళం మరణం అనంతరం తమిళనాడు ప్రజలను ఉత్సాహపర్చగల శక్తి సామర్థ్యాలుగల నాయకుల సంఖ్య రెండు నుంచి ఒకటికి తగ్గిపోయింది.

కేవలం రాష్ట్ర స్థాయిలోనే శ్రీ కామరాజ్, ఆయన అనుయాయులు అధికార కాంగ్రెసులో చేరాలని రాష్ట్ర కాంగ్రెసు నాయకులు అభిలషిస్తున్నారు. అయితే కామరాజ్‌ను అందరిని వదిలేసి కాంగ్రెసులో ఎలా చేరడం అన్నది సమస్య.

అధికార కాంగ్రెసులో చేరవలసిందని సంస్థా కాంగ్రెసు నాయకులందరికి కబురు పంపే అవకాశాలుగానీ, పార్టీని పూర్తిగా రద్దుచేసే అవకాశం సంస్థా కాంగ్రెసుకు లేదు.

శ్రీ కామరాజ్ పాత కాంగ్రెసును వదలి అధికార కాంగ్రెసును కౌగిలించుకొంటే ఆయన గౌరవం దిగజారిపోగలదన్న వాదన కూడా లేకపోలేదు. అయితే, అధికార కాంగ్రెసు నాయకులకు ఆయన అంటే ఎప్పుడూ వదలిప్రాయం వుంది. ఆయన అభ్యుదయ భావాలు కలవాడని, ఉదాత్త సంబంధమైన అంశాలపై ఆయన భావాలు, అధికార కాంగ్రెసు భావాలు ఒకటే. నని అధికార కాంగ్రెసు అభిప్రాయపడుతుంది.

మరొక పార్టీ అధికారంలో వున్న రాష్ట్రం తమిళనాడు మాత్రమే. శ్రీ కామరాజ్ తమిళనాడు విషయంలో వేరే పైకి అనుసరించడానికి ఈ పరిస్థితి దారితీసే అవకాశం కలదు.

అధికార కాంగ్రెసుతో కలవిపోవడానికి పర్యాయం గైకొనవలసిందిగా ఆయనను కోరుతూ రాష్ట్ర సంస్థా కాంగ్రెసు తీర్మానం చేసే అవకాశం కూడావుంది.

అధికార కాంగ్రెసులో చేరే విషయమై మీ అభిప్రాయాలేమిటని శ్రీ కామరాజ్‌ను "ఆంధ్రజ్యోతి" ప్రతినిధి అడుగగా అధికార కాంగ్రెసులోకి రావలసినదిగా ఎవరూ తనను ఆహ్వానించనది. ఏ ప్రాతిపదికపై చేరవలసింది తెలుసుకొనగోరుతున్నవని అన్నారు.

బస్సు ప్రమాదంలో 120 మంది మృతి

కయిరో సమీపంలో దుస్సంఘటన

కయిరో, ఆగస్టు 10 — కయిరోకు 110 కిలోమీటర్ల దూరంలోగల ఒయాసిస్ పట్టణం సమీపంలో ఒక కాల్వలో ఒక బస్సు బోల్తాపడి మునిగిపోవడంవల్ల దాదాపు 120 మంది మరణించారని, 12 మందిగాయపడ్డారని "అల్ అహ్రం" పత్రిక వెల్లడించింది. ఈ దుస్సంఘటన గత రాత్రి జరిగింది.

రోడ్డును దాటుతున్న ఒక గాడిదను డీకొనకుండా నివారించడానికి డ్రయివర్ ప్రయత్నించడంతో ఆ బస్సు ప్రక్కనే వున్న కాల్వలో పడినట్టు ఆ పత్రిక తెలియజేసింది.

నీటిలో నుంచి 25 మృతదేహాలను వెలికితీశారు.

తనపై ఆరోపణలకు నిక్సన్ సమాధానం

వచ్చేవారం ప్రకటిస్తారట

వాషింగ్టన్, ఆగస్టు 10 — వాటర్‌గేట్ ఉదంతంలో తనపై వచ్చిన ఆరోపణలకు ప్రెసిడెంట్ నిక్సన్ సమగ్రమైన వివరాలతో కూడిన జవాబు చెబుతూ వచ్చే వారంలో ప్రసంగిస్తారని ప్రెసిడెంట్ కార్యాలయంనుంచి వెలువడిన ప్రకటనవల్ల తెలుస్తున్నది.

మేరీల్యాండ్‌లోని క్యాంప్ డేవిడ్‌లో ఆయన కడచిన వారమంతా గడిపారు. ఈ వారాంతం వరకు ఆయన అక్కడే వుండి వాటర్‌గేట్ ఉదంతంపై తన వాదనను రూపొందిస్తారు.

శ్రీ మిశ్రాతో లోకోసిబ్బంది చర్చలలో ప్రతిష్టంభన

పని గంటలు తగ్గింపు సమస్యపై అంగీకారం కుదరలేదట

న్యూఢిల్లీ, ఆగస్టు 10 — రెండు మిత్రిది రోజులుగా జరుగుతున్న లోకో సిబ్బంది జరుపుతున్న సమ్మెను విరమింపచేయడానికి నేడు రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా లోకో సిబ్బంది ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలలో చిక్కులుఏర్పడినవి. పని గంటల తగ్గింపు సమస్యపై వారి మధ్య అంగీకారం కుదరలేదు.

అర్ధరాత్రి తర్వాత కూడా ఈ సమావేశం జరుగుతూనే వుంది. సమావేశం మధ్యలో లోకోసిబ్బంది ప్రతినిధి ఒకరు బయటకువచ్చి పని గంటలను 14 నుంచి ఎనిమిది గంటలకు తగ్గించడానికి ప్రభుత్వం అంగీకరించలేదని చెప్పారు.

పని గంటల తగ్గింపు విషయంలో లోకో ఉద్యోగులు, రైల్వే మంత్రి మధ్య నేటి రాత్రి చర్చలు ప్రతిష్టంభనలో పడినాయి.

నుదీర్ఘమైన సంభాషణలు నేటి అర్ధరాత్రి 12.30 గంటలవరకు కొనసాగినాయి. సమావేశం అనంతరం శ్రీ మిశ్రా విలేకరులతో మాట్లాడుతూ, "చర్చలు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని అభిప్రాయభేదాలు చాలావరకు తగ్గిపోయినాయని అన్నారు.

చాలా అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిందని వివరించారు.

మారుతి సినిమా అధిపతి శ్రీ పోతిన శ్రీనివాసరావు పాత్రుడు అస్తమయం

విజయవాడ, ఆగస్టు 11 — ప్రముఖ సివిల్ ఎన్జినీయర్ స్థానిక మారుతి సినిమా, శ్రీనివాసమహల్ థియేటర్ల యజమాని శ్రీ పోతిన శ్రీనివాసరావుపాత్రుడు నిన్నరాత్రి ఇక్కడి తమ వ్యాపారంలో మృతిచెందారు.

ఆయన వయసు సుమారు 62 సంవత్సరాలు.

శ్రీ శ్రీనివాసరావు పాత్రుడుకు భార్య శ్రీమతి అన్నాయమ్మ (మాజీ మునిసిపల్ కౌన్సిలర్) ముగురు కుమారులు పి. జి. బెనర్జీ, డూండీ, నారాయణస్వామి కలరు.

విజయవాడ మాజీ మునిసిపల్ చైర్మన్ స్వర్గీయ పోతిన గిరిపతిరావు పాత్రుడు వీరిసోదరుడు. స్వర్గీయ పరుచూరి చిట్టి బాబు స్వర్గీయ శ్రీమతి పరుచూరి గ్రీయరాంబ వీరి సోదరి.

సినిమా, రాజకీయ రంగాలకు చెందిన పెక్కురుమంది ప్రముఖులు శ్రీ శ్రీనివాసరావు భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీయుతులు పి. పుల్లయ్య, కృష్ణ, పి. మల్లికార్జునరావు, చంద్రశేఖరరావు (నవయుగ), కృష్ణప్రసాద్ (అన్నపూర్ణ), జయదేవ్ (లక్ష్మీ ఫిలింస్) బలిపాటి ఉమామహేశ్వరరావు, జి. సాంబశివరావు (విర్మాత), కాట్రగడ్డ నరసయ్య, జి. కామరాజు (పూర్ణ), జి. అడిశేషగిరిరావు, వి.ఎస్.ఆర్. స్వామి, తమ్మిన పోతరాజు, డాక్టరు టి. వి. ఎస్. బలపతిరావు, అమరావతి శేషగిరిరావు (కాకరకాయ), విజయవాడ, గుంటూరు, గుడివాడ మొదలైన పట్టణాలలోని ప్రముఖులు. ఇంకా పెక్కుమంది రాజకీయ సాంఘిక సంస్థల నాయకులు వీరిలో వున్నారు.

అంత్యక్రియలు

నేటిఉదయం కృష్ణానదీ తీరాన శ్రీ శ్రీనివాసరావు భౌతికకాయానికి అంత్యక్రియలు జరిగాయి. ఆయన పెద్దకుమారుడు శ్రీ పి. జి బెనర్జీ చితికి నిప్పంటించారు.

శ్రీ పోతిన శ్రీనివాసరావుపాత్రుడు మరణంపట్ల సంతాప సూచకంగా నేడు విజయవాడలో సినిమా థియేటర్లలో మ్యాట్నీ ప్రదర్శనలు రద్దుచేశారు. శ్రీనివాసమహల్, మారుతీ సినిమాలలో నేడు మూడు ఆటలను రద్దుచేశారు.

ఆంధ్ర యూనివర్శిటీ ఎం.ఇ. పరీక్ష ఫలితాలు

వాల్తేరు, ఆగస్టు 11 — ఎం. ఇ. రెండవ సంవత్సరం ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం "ఎ" ఎలెక్ట్రికల్ యంత్రాలు, "బి" విద్యుత్శక్తి ఉత్పత్తి పద్ధతులు ఫలితాలు ఈ దిగువ యిస్తున్నాము.

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 28_ఎ. 29. 31. 33.

అడ్వాన్స్‌డ్ మేథమాటిక్స్ ii లో ఉత్తీర్ణులు: 13. 17. 32 33. 34. 36 37.

ఎలెక్ట్రానిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్ లలో ఉత్తీర్ణులు: 13. 14. 32. 33 3436. 37

పవర్ సిస్టమ్స్ యానాలసిస్‌లో ఉత్తీర్ణులు: 14. 34. 38

పవర్ మెకానిజమ్స్‌లో ఉత్తీర్ణులు: 12. 13. 14. 15. 17. 32. 36

సెమినార్ టెక్నికల్ రిపోర్టులో ఉత్తీర్ణులు 12. 13. 14 15. 16. 30. 32. 33 34. 35. 36.

సివిల్ ఇంజనీరింగ్ విభాగం పాయిల్ మెకానిక్స్, పౌండేషన్ ఇంజనీరింగ్ మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు :2. 4.

కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో ఉత్తీర్ణులు: 1. 3.

సెమినార్ టెక్నికల్ రిపోర్టులో ఉత్తీర్ణులు 1. 3.

ఎలక్ట్రికల్ హెల్త్ ఇంజనీరింగ్ (ఎస్.ఆర్) మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు 5

"ఎ" పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ (ఓ. ఆర్) కాంపోజిట్ కెమిస్ట్రీ పరీక్షకు హాజరయిన 8వ నెంబరు అభ్యర్థి ఉత్తీర్ణుడయ్యాడు. స్ట్రాయిక్, స్ట్రాయిక్ ట్రీట్‌మెంట్ పరీక్షకు హాజరయిన 9వ నెంబరు అభ్యర్థి ఉత్తీర్ణుడయ్యాడు

బి. స్ట్రక్చర్స్: మొత్తం పరీక్షకు హాజరయిన ఎనిమిదవ నెంబరు అభ్యర్థి అడ్వాన్స్‌డ్ మేథమాటిక్స్ ii లోను, మెటీరియల్స్ టెక్నాలజీ ఎక్స్‌పరిమెంటల్ స్ట్రెస్ అనాలసిస్, ఇన్‌స్ట్రుమెంటేషన్‌లోను ఉత్తీర్ణులయ్యాడు.

హైడ్రాలిక్ ఇంజనీరింగ్: ఎవరు ఉత్తీర్ణులు కాలేదు.

ఎం. ఇ మూడవ సంవత్సరం పరీక్ష ఫలితాలు: ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ (పి ఆర్) లో 66. 67 68 నెంబర్లు గల అభ్యర్థులు ఇండస్ట్రియల్ హైటెక్, ఇండస్ట్రియల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ లలో ఉత్తీర్ణులయ్యారు.

ఎం. ఇ. వార్షిక సంవత్సరం; పబ్లిక్ హెల్త్ పరీక్ష: ఒకటవ నెంబరుగల ఒకే ఒక అభ్యర్థి పరీక్షకు హాజరయ్యాడు. ఆయన ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యాడు.

అప్లయిడ్ స్టాటిస్టిక్స్‌లో బోధనాగ్రంథ్యుయేట్ డిప్లొమా పరీక్ష: ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు 991 993 996, 998.

రెండవ శ్రేణిలో ఎవరు ఉత్తీర్ణులు కాలేదు.

987. 988. 992, 995. 997. 1001 నెంబర్ల పరీక్షలను రద్దుచేశారు. ఈ పరీక్షల ఫలితాలను రద్దుచేసి ప్రకటిస్తారు.

అయిదువేల ఎకరాలకు ముంపు బెడద నివారణ

నీరుకొండ మురుగుకాల్వకు ప్రారంభోత్సవం

విజయవాడ, ఆగస్టు 11 — దుర్భిక్ష నివారణ పథకాలకింద గుంటూరు జిల్లాలో పెక్కు ప్రయోజనకర కార్యక్రమాలు చురుకుగా కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టరు శ్రీ కె జయధారరెడ్డి ప్రతి పనిని తరచు స్వయంగా పర్యవేక్షిస్తూ పథకాల అమలుకు దోహదం చేస్తున్నారు. ఈ పథకాలలో కొండవీటి వాగు ఒకటి.

కొండవీటి వాగు ముంపువల్ల ఏటా సుమారు అయిదువేల ఎకరాలలోని పైరు వరదపాలైతూ వుండేది. దుర్భిక్ష నివారణ పథకంలో దీనిని చేర్చి 225 మైల గ్రాంటు చేసి. అయిదువైళ్ళ నలుగున్నర ఫర్లాంగుల మేరకు కాల్వ త్రవ్వి ఇప్పుడే ముంపును శాశ్వతంగా నివారించారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ టి. విశ్వనాథరావు. అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ కె రంగయ్య ప్రత్యక్ష పర్యవేక్షణలో అధికారులు ఈ పనిని రెండుమిది నెలలలో పూర్తిచేశారు.

నిన్న ఉదయం దీనికి ప్రారంభోత్సవం చేయడానికి జిల్లా కలెక్టరు నీరుకొండ వచ్చినప్పుడు ఆయనను గ్రామజనులు వందలకొద్దీ ఎడ్లను పూన్చిన బండిపై మంగళ వాద్యముల మధ్య ఊరేగించారు. అంటే వారి ఆనందం ఎంతటిదో... అర్థమవుతుంది. ఒక అధికారికి ఇంతటి స్వాగత సత్కారాలు జరిపించడం అరుదు. అంతేకాదు, గ్రామజనులు తమ కృతజ్ఞతా సూచకంగా ఈ కాల్వకు ఇకపై ఆయన పేరిటే నామకరణం చేశారు.

ఈ పథకం నీరుకొండ, బేతపాడు, తురగల్లు, యర్రబాలెం, విజ్ఞదరు మొదలైన అయిదు గ్రామాలకు చెందిన సుమారు వెయ్యి కుటుంబాలవారి ఆరాధ్యుడైన అయిన దివి. పెద్ద, వరి, పొగాకు, మిర్చి, ప్రతి మొదలైన బంగారు పంటలు పుష్కలంగా ఇక పండించుకునే కొండకోణ పంచాయతీ సర్పంచ్, మంగళగిరి సమితి ఉపాధ్యక్షులు అయిన శ్రీ పుంటా సుబ్బారావు వివరించారు. ఈ పథకం అమలుకు ఈయన అవిరళమైన కృషి సల్పారు.

ఈ మురుగుకాల్వ పొడవునా అయిదువందలమైళ్ళ రోడు కూడా ఏర్పడింది. మరి మైళ్లకొద్దీ రోడ్డువేసే తాడికొండ నుంచి విజయవాడ రావడానికి 15 మైళ్ళు తగ్గినట్టవుతుంది. ఇది జిల్లాపరిధిలోనిది. ఇందులకు తప్పక పూనుకొనగలమని ప్రారంభోత్సవం సభలో జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కామ వెంకటరెడ్డి వాగ్దానం చేశారు.

సభకు అధ్యక్షత వహించిన మంగళగిరి సమితి ప్రెసిడెంటు శ్రీ గుజ్జు గంగాధరరెడ్డి పట్టుదలతో ఈ పథకాన్ని సాధించిన శ్రీ పుంటా సుబ్బారావును అభినందించారు.

శ్రీ పుంటా సుబ్బారావు జిల్లా కలెక్టరుకు స్వాగత పలాన్ని సమర్పిస్తూ ఈ కాల్వ పొడవునా విద్యుచ్ఛక్తి లైట్లు వెస్తే, లిఫ్టు ఇరిగేషన్ జరుగగలదన్నారు.

ఇందుకు శ్రీ జయధారరెడ్డి సమాధానమిస్తూ రైతులు ఎకరాకు వందరూపాయలు బెడ్ మెంట్ లెవిని చెల్లిస్తే విద్యుచ్ఛక్తి తప్పక సరఫరా చేయగలమని హామీ ఇచ్చారు.

కాశ్మీర్ వరదలలో సైన్యం సహాయం

ఇండియా, పాకిస్తాన్‌ల అవగాహన

న్యూఢిల్లీ, ఆగస్టు 10— జమ్మూ-కాశ్మీర్ ప్రాంతం పరిహద్దులలో వరదలకు గురైన వారిని మానవతా దోరణిలో కాపాడడానికి ఇండియా పాకిస్తాన్‌లు ఒక ఒప్పందానికి వచ్చినట్టు ఇక్కడి రక్షణ శాఖ విడుదల చేసిన ప్రకటనవల్ల తెలుస్తున్నది.

అత్యవసర సహాయం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని నిన్న భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు సహాయ కార్యక్రమాలను ప్రారంభించడం ఈ ఒప్పందంవల్ల సాధ్యమైంది.

హైదరాబాద్ — గోవా టూరిస్ట్ బస్ సర్వీస్

హైదరాబాద్, ఆగస్టు 11 — హైదరాబాద్‌నుంచి గోవాకు ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ నడిపే మొదటి టూరిస్ట్ బస్ సర్వీసును ఆగస్టు 15 న ప్రారంభిస్తారు.

ఒక లగ్జరీ బస్సును ఈ సర్వీసుకోసం సరుపుకొంటారు. 15 వ తేదీన బయలుదేరిన బస్సు ఆగస్టు 17 వ తేదీన పాండిచ్చేరి చేరుతుంది.

విజయనగరం జెనిస్ వారోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఆగస్టు 11— విజయనగరం జెనిస్ వారోత్సవాలకు మొన్న సాయంత్రం ఇక్కడి ఆంధ్ర విశ్వవిద్యాలయ రాజకీయ విభాగం అధిపతి డాక్టర్ ఆర్. వి. ఆర్. చంద్రశేఖరరావు ప్రారంభోత్సవం చేశారు. జెనీ అధ్యక్షుడు శ్రీ పి. ఎల్. పి. రాజు అధ్యక్షత వహించారు.

తరుణాల న్యాయ వ్యవస్థపై గోష్ఠి జరిగింది. శ్రీయుతులు వి. లక్ష్మీనరసు, శ్రీ రామారావు, శ్రీ వి. లింగమూర్తి, శ్రీ డి. గణపతిరావు ప్రసంగించారు. డాక్టర్ ఆర్. వి. ఆర్, చంద్రశేఖరరావు మోడరేటర్‌గా వ్యవహరించారు.

జెనీ ఉపాధ్యక్షుడు శ్రీ భాగ్ మిర్ పురి సంపు జర్నలీ ఆవిష్కరించారు.

ఎయిర్ చీఫ్ మార్షల్ శ్రీ మెహ్రోత్రా తిరుపతి ఆగమనం

తిరుపతి, ఆగస్టు 11— మాడికదళ ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ టి. పి. మెహ్రోత్రా నిన్న ఉదయం ఇక్కడి విలేకరులతో మాటాడుతూ హిందూస్థాన్ ఎయిరోనాటిక్ సంస్థ కార్యాలయానికి ఎంతో సేవచేస్తున్నదని చెప్పారు. అయితే, చాలా వ్యయంతో కూడిన పరిశ్రమని అయిన అన్నారు.

తిరుపతి వద్ద కల ఆంధ్ర టెక్నికల్ ఎయిర్ స్క్వాడ్రన్ (ఎస్. సి. పి.)ని శ్రీ మెహ్రోత్రా నిన్న తనిఖీ చేశారు.

ఎయిర్ చీఫ్ ఇక్కడకు వచ్చినప్పుడు ఎస్. సి. సి. డైరెక్టర్ ఎయిర్ కమోడోర్ ఎం. ఎస్. రేగ్, గ్రూప్ కమాండర్ లీడింగ్ కల్నల్ ఆర్. సి. లీటియా, ఆఫీసర్ కమాండింగ్ స్క్వాడ్రన్ లీడర్ రామకృష్ణ స్వాగతం చెప్పారు.

తిరుపతి దేవస్థానం నడుపుతున్న ఉచిత స్త్రీ చికిత్సా కేంద్రంలో వి రోగులకు శ్రమతో మెహ్రోత్రా ఉచితంగా కళ్ళకోళ్ళను పంచిపెట్టారు.

అయిదవ ప్రణాళిక ముసాయిదాపై రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చలు

సెప్టెంబరు మొదటి వారం నాటికి పూర్తి కాగలదట

న్యూఢిల్లీ, ఆగస్టు 11 — అయిదవ ప్రణాళిక ముసాయిదాపై ప్లానింగ్ కమిషన్ చర్చలు సెప్టెంబరు మొదటి వారంనాటికి పూర్తి కాగలవని అనుకుంటున్నారు

లోపుగా అయిదవ ప్రణాళిక ముసాయిదాపై చర్చలవల్ల కార్యక్రమంపై వివిధ కేంద్ర మంత్రులతో ప్లానింగ్ కమిషన్ చర్చలు ముగిస్తుంది.

ప్లానింగ్ కమిషన్ ఈ వారంలో మూడు రాష్ట్రాల ఎక్షిత్వాలతో (వేర్వేరుగా) పంజాబ్ (అమృతసర్) చర్చలు జరిపింది

ఆకాశవాణి

సోమవారం, ఆగస్టు 13

విజయవాడ

ప్రా॥ 12.40 కార్మిక కుటుంబ సహకార సంఘాలు—ప్రసంగం: ఎల్. రామచంద్రప్రసాద్. 1 20 చిత్రమంగీజీ 1.30 సం. ఎస్. గోపాలకృష్ణన్. వయొలిన్: సా॥ 5 30 ఎం. ఎల్. వి. ఎస్ మహాలక్ష్మి 7.45 వ్యయకవిత: ఉప్పులూరి రామిరెడ్డి 9.15 పరిశోధన వ్యాసాలు—ఎణాకికా రచన: ప్రసంగం.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 8.20 సుశీలాదేవి కవి: వయొలిన్. మ॥ 1.30 ఆర్. కె. శ్రీకంఠన్.

హైదరాబాద్ — బి

ఉ॥ 7.05 పసల వాసుదేవరావు. 9.00 సుహమ్మద్ అలీ. సా॥ 5.30 రామకృష్ణ తల్లి. 7.05 జి. విజయలక్ష్మి. 8.25 ఎద్దాపతోలలే. రాంచరణ్ 8.35 పాటలు మెట్టలో వెడు. 9.31 సంధ్యామధ్య.

మద్రాసు — ఎ

ఉ॥ 6.35 టి ఎస్. కృష్ణన్. వయొలిన్: 7.25 పిల్లుకుల్ ముదుగాదాసి. 7.45 ఉషా సారథి: గ్రామం. మ॥ 12.50 ఎల్. కృష్ణన్. 1.04 కొత్త కమల. టి.ఎమ్. కొందిరాజన్ తానికి సుబ్రహ్మణ్యం 2.30 వి ఎస్. సుబ్బులక్ష్మి. సా॥ 9.15 చిట్టిబాబు వీణ. గురు బాయూరి దొరై: వ్యాసంగం.

కొత్తవలసలో బియ్యం స్వాధీనం

జిల్లా సరఫరా అధికారి చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

పశాఖపట్నం, ఆగస్టు 11 — జిల్లా సరఫరాల అధికారి శ్రీ పి ఎస్ బి రామయ్య తమ సిబ్బందితో కలసి కొత్తవలసలో ముగుసు డీప్పు నుంచి ధరల నూచిక ప్రకటన ఉత్తరువు క్రింద కంట్రోలు ఉత్తర్వులను ఉల్లంఘించారన్న నేరారోపణపై 222 బస్తాల బియ్యం, 31 బస్తాల గోధుమ, 2 బస్తాల రవ్వ, 71 బస్తాల పైదా, స్వాధీనం చేసుకున్నారు.

వ్యాపారం చేయకుండా నిల్వలను కొత్తవలసలో అమ్మకంచేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

సింహాచలం దేవస్థానం ఆదాయం

జూలై నెలకు సింహాచలం దేవస్థానం ఆదాయం 2 17 054-62 రూపాయలని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ టి. ఎస్. ఎస్. ఎస్. రాజు ఎకటనన్నారు తెలుస్తున్నది.

ఒక రూపాయికి కిలో బియ్యం

పేదలకు అమ్మకానికి

పెద్దాపురం వ్యాపారస్థుల సమ్మతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, ఆగస్టు 10 — పెద్దాపురం మున్సిపాలిటీ ఆఫీసర్ శ్రీ బి. విద్యాస్వామి కృషి వలనంగా స్థానిక వ్యాపారస్థులు ఇంతవరకు కిలో 1.30 రూపాయలు అమ్ముతున్న బియ్యాన్ని కిలో ఒక రూపాయి చొప్పున వ్యవసాయ కూలీలకు, పేదవారికి రెండు వందల కిట్టాలీలవరకు అమ్మడానికి అంగీకరించారు

తక్కెరకాపులకై కుటుంబానికి రోజుకు ఒక కిలో బియ్యం చొప్పున అమ్మడం జరుగుతుందని వ్యాపారస్థుల సంఘ కార్యదర్శి శ్రీ డి. వీరభద్రరావు తెలియజేశారు.

వర్గీకృత ప్రకటనలు

అమ్మకం

12 వెల లీటర్ల కెపాసిటీ గల అయిల్ టాంక్ రివ్యూయింగ్ కండిషన్‌లో ఉన్నది. అమ్మకమునకు సిద్ధముగా ఉన్నది. కావలసిన వారు ఈ క్రిందివారిని సంప్రదింపవలెను.

యమ్. సూర్యనారాయణరావు,
శ్రీనివాసా లాం పబ్లిసిటీ ఆఫీసు,
ఫోన్ నెం 617. ఏలూరు.

వేలం నోటీసు

రేవల్లె మునిసిపాలిటీ

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా రేవల్లె మునిసిపాలిటీలో ప్రకాశం రోడ్డు మార్కెట్‌లో P. W. D. ఆఫీసు ఎదురుగా నిర్మించిన 4 కొట్టు వ్యాపార సమితి వారు వ్యాధీకము చేసిన తేదీ లగాయతు వ. 31_3_77 వరకు అద్దెకిచ్చుటకు గాను ది. 16 8_73 వ తేదీ పాయంత్రం గం॥ 4_00 లకు మునిసిపల్ ఆఫీసు ఆవరణలో కమిషనరు, స్పెషల్ ఆఫీసరుగారిచే బహిరంగముగా వేలము పాటపెడబడును. పాటలో పాల్గొనువారు బిడ్డింగ్ కొట్టు నకు రు. 100/—లు వరావుకు చెల్లించి, వాల్యేషన్ సర్టిఫికెటు దాఖలు చేసి పాటలో పాల్గొనవలయును. ఇంకా వివరములు ఆఫీసు పనివేళలో వేళలో తెలిసికొనవచ్చును.

(సం) ... సుబ్రహ్మణ్యం,
కమిషనరు & స్పెషల్ ఆఫీసరు.

సెక్సు హాస్పటల్

దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!

డా. A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P
గవర్నరుపేట, మ్యాజిస్టిక్ రోడ్, విజయవాడ 2 (A.P)

మధుమేహవ్యాధులకు ప్రత్యేక చికిత్స గలదు

నోటిఫికేషన్

ఉస్మానియా యూనివర్శిటీ వారిచే జారీచేయబడిన నెం. 77/D/295/II/73 Acad ot. 27-7-73 నోటిఫికేషన్‌లో — జి. ఓ. యంయస్ నెం. 674 తేది 18-7-73 క్రింద (55) సీట్లు కేటాయింపబడినవి. ఈ సీట్లకు సంబంధించి తెలియపరచబడిన వివరము ఇవ్వబడినది.

ఈ 55 సీట్లలో ప్రవేశముకొరకు ఉస్మానియా యూనివర్శిటీ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్‌లో బి. ఇ., కోర్సులో ప్రవేశమునకు ఆంధ్రప్రదేశ్ లోనపైన నివాసితులు అందరూ దరఖాస్తు చేయుటకు అర్హులు.

పైన పేర్కొన్న జి. ఓ. ప్రకారము, దిగువ తెలియపర్చబడిన కాటగరీల విద్యార్థులకు వాటి శాతములు సీట్లు రిజర్వు చేయబడినవి.

షెడ్యూల్డు కులము	14%
షెడ్యూల్డు తెగలు	4%
వెనుకబడిన తరగతులు	25%
అంగ వికలురైనవారికి	1%
యస్. సి. సి. స్టాఫ్సు & ఎక్స్‌సర్వీస్ మెన్ & ఆర్మ్డ్ పర్సనల్ యొక్క పిల్లలకు	1%
ఇతర కమ్యూనిటీలు	55%

ఈ అడ్మిషను సీట్లు, ఆంధ్రప్రదేశ్‌లో నివాసితులైనవారికి మాత్రమే ప్రారంభింపబడును.

(టి. వి. నారాయణ)
డిప్యూటీ డైరెక్టర్ & స్పెషల్ ఆఫీసర్,
ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

జిల్లా కలెక్టరుగారి కార్యాలయము, అబ్కారీ శాఖ, మెదక్ జిల్లా ప్రధాన కార్యస్థలము, సంగారెడ్డి.

నెం. 1891/ఎక్సు/73/ఇ1. తేదీ. 4_8_1973.

ప్రకటన

ఇందుమూలముగా తెలియ జేయడమేమనగా మెదక్ జిల్లా కల్లు, సారాయి దుకాణములు 1973_74 సంవత్సరముకొరకు ఈ క్రింద చూపించబడిన తేదీలలో స్థలములలో వేలము వేయబడును. ఈ ఒడంబడిక లేక కౌలు గడువు అక్టోబరు 1టి 1973 నుండి 30 సెప్టెంబర్ 1974 ఒక సంవత్సరమువరకు వుండును.

తేదీ	వేలము జరుగు స్థలము	వేలము వేయబడు దుకాణములు తాలూకా వివరములు
27_8_1973 మండి 3_9_1973 ఉదయము గం. 10_00 నుండి సాయంత్రము గం. 6_00 వరకు	1 సంగారెడ్డి మోతిమహల్ సినిమాహాల్ సంగారెడ్డి	1 అందోలు తొగిపేట 2 సంగారెడ్డి 3 జహీరాబాదు 4 నారాయణఖేడ్ 5 మెదక్ 6 నర్సాపూర్
5_9_1973 నుండి 7_9_1973 వరకు ఉ.గం. 10_00నుండి సా. గం. 6_00 వరకు	సిద్దిపేట్ కచ్చరీ సినిమా హాల్, సిద్దిపేట్	1 సిద్దిపేట్ 2 గజ్వేల్

వేలములో పాల్గొనదలచినవారు ఇతర వివరములు మరియు నిబంధనలు, షరతులు, మున్నగు విషయముల కొరకు ఈ క్రింద చూపబడిన ఆఫీసరును లేక మోహర్రిర్, అబ్కారీ కార్యాలయము సంగారెడ్డిలో ప్రభుత్వ కార్యాలయ సమయములో సంప్రదించవచ్చును.

(సం) కలెక్టర్,
అబ్కారీ శాఖ, మెదక్ జిల్లా.

బిహార్ ముఖ్యమంత్రి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 10— తన మంత్రివర్గం విస్తరణ గురించి అధిష్ఠానవర్గంతో సంప్రతించేందుకు బీహార్ ముఖ్యమంత్రి అబ్దుల్ గఫూర్ నేడిక్కడికి వచ్చారు. ఆయన రేపు ప్రధాని ఇందిరా గాంధీతో చర్చలు జరపవచ్చు.

పాలం విమానాశ్రయంలో భద్రతా చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10— పాలం అంతర్

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం

స్కైలాబ్ ప్రయోగాలలో ఆంధ్ర శాస్త్రవేత్త ప్రతిభ

నరాలేళ్ళ క్రితం న్యూయార్క్, అల్బనీ నగరాలకు చెందిన కొందరు ప్రముఖులు న్యూయార్క్ రాష్ట్ర రాజధాని అల్బనీ నగరంలో ఒక జగోళ పేధశాలను నెలకొల్పారు. ఆదే డిడీ అబ్జర్వేటరీ, ప్రయోగశాలలు ఏర్పాటుతో నిర్వహిస్తున్న ఈ పేధశాలను అమెరికన్ స్కైలాబ్ పరిశోధనలలో ఒక ముఖ్యభూమిక నిర్వహిస్తున్నది.

స్కైలాబ్ చేస్తున్న 27 శాస్త్ర ప్రయోగాలలో మూడు ప్రయోగాలను ఈ అబ్జర్వేటరీ రూపొందించింది. ఈ మూడు ప్రయోగాలలో ఒకదాన్ని చేసినవారు శ్రీ జక్కంపూడి సుబ్బారాయుడు. వీరిది నెల్లూరు జిల్లా తిప్పనపుడుపం.

దాదాపు ఆరేళ్లుగా అమెరికాలోవుంటున్న శ్రీ సుబ్బారాయుడు 1972 లో డిడీ అబ్జర్వేటరీలో శాస్త్ర ప్రయోగాల కార్యక్రమం పరిశీలకుడుగా చేరాడు.

డిడీ అబ్జర్వేటరీ ఇంకా అనేక శాస్త్ర ప్రయోగాలను చేస్తున్నదని శ్రీ సుబ్బారాయుడు చెప్పాడు. ఇటీవలనే సూక్ష్మ ఉల్కాలను సేకరించే విధి నిమిత్తం భూమికి 80 000 అడుగుల ఎత్తున మెలాన్ పెలూన్‌ను ఆస్ట్రేలియాలో ఈ అబ్జర్వేటరీవారు ప్రయోగించారు. ఇది

శ్రీ

కె. వి. సుబ్బయ్య

దక్షిణార్ధగోళం మీద విహరించి తిరిగి ఆస్ట్రేలియా ఎడారిలో దిగి ది.

వేపనల్ పైన్స్ ఫౌండేషన్ నాసా ఇచ్చే కాంట్రాక్టుక్రింద పనిచేసే ఈ వేధశాల రూపొందించిన మూడు స్కైలాబ్ శాస్త్ర ప్రయోగాలివి:

1. భూమి ఉపరితలంమీదపడే గ్రహణ ధాయలను సిద్ధాంతీకరించడం. సూర్య, చంద్ర, భూ గ్రహ కూటం సిద్ధాంతాన్ని అనుసరించి భూ, చంద్ర గ్రహాల సూర్య పరిభ్రమణం ఎలా జరుగుతున్నదీ నిర్ణయించారు. ఈపరిశీలన ద్వారా సూర్యమండలంలో ప్రేలుళ్ళు సోలార్ కరోనా, (సౌరశీతోపలయం) ఇందుకు సంబంధించిన అదితర అంశాలనుగురించి తెలుసుకోవచ్చు.

2. అంతరిక్షంలో మంచు నృష్టికాల పరిశీలన. అంతరిక్షంలో ఎర్పడిన పరిణామ ప్రమాణపు మంచు నృష్టికాలు ఆవిరి రూపంలో అస్తిత్వం కాకుండా ఎలా నేపు వుంటాయో సిద్ధాంతీకరించడం ఈ ప్రయోగ లక్ష్యం. ఈ ప్రయోగాన్ని రూపొందించినవారు శ్రీ సుబ్బారాయుడు. ఒక వ్యోమ మందిరం నుంచి బయటికి వచ్చిన నీటి ఆవిరి దాని ద్వారం దగ్గర పనిచేస్తుంది. ఎక్కువ ప్రమాణంలో ఇలా నీటి ఆవిరి పనిచేయించి పట్టయితే, మందిరం స్థిరీకరణకు సంబంధించి కొన్ని ఇంజనీరింగు సమస్యలు ఏర్పడ్డాయని శ్రీ సుబ్బారాయుడు చెప్పాడు. ఇందువల్ల మందిరం దారితప్పి ప్రమాదంవున్నది. మందిరం ద్వారం దగ్గర ఏర్పడే ఈ మంచు నృష్టికాలను తొలిగించడం ఎలా అనే విషయంలో లెబరేటరీలోనే అంతరిక్షంలో వుండే పరిస్థితులవంటి వాటిని సృష్టించి ఈ పరిశీలనలు జరపడం జరిగింది.

3. మూడవది క్యాటరింగు ఎక్స్‌పెరిమెంటు. స్కైలాబ్ కవచం పగిలిన కారణంగా సోలార్ ఎర్‌లాక్ అమికేవేడికి గురి అయినందున దాపైన వ్యోమగాములు గొడుగులాంటి కప్పును అమర్చినందువల్ల ఈ ప్రయోగాన్ని చేయడానికి వీలులేక పోయింది. సోలార్ ఎర్‌లాక్‌పై సూర్యరశ్మి నేరుగా పడినప్పుడే దీన్ని చేయడానికి వీలౌతుంది. ఈ ప్రయోగానికి గనుక జరిగి వుట్టయితే అంతరిక్షంలో ధూళి ఉనికిని అంచనా వేయగలిగిఉండేవారని శ్రీ సుబ్బారాయుడు చెప్పాడు.

శ్రీ జె. సుబ్బారాయుడు

డిడీ అబ్జర్వేటరీ విరాళాలకు ధర్మకర్తల బోర్డు ఒకటి వున్నదని ఆయన అన్నారు. ఎస్. ఎస్. ఎస్. వాసా, కొందరు దాతలు ఇచ్చే విరాళాలనుంచి దీనికి నిధులు లభిస్తాయి. ప్రస్తుతం దీనికి అనుబంధంగా ఒక రేడియో టెలిస్కోపును కూడా నిర్మిస్తున్నారు.

డిడీ అబ్జర్వేటరీతో న్యూయార్క్ స్టేట్ యూనివర్శిటీకి కూడా సంబంధం వున్నదని శ్రీ సుబ్బారాయుడు చెప్పాడు. ప్రతి ఆగస్టు 15 భారత స్వాతంత్ర్య దినంనాడు భారతీయ కుటుంబాలవారు అమెరికన్ కుటుంబాల వారిని తమ ఇళ్ళకు ఆహ్వానిస్తుంటారని, అలాగే ప్రతి జూలై నాలుగున అమెరికన్ స్వాతంత్ర్యదినంనాడు అమెరికన్ కుటుంబాలు భారతీయ కుటుంబాలవారిని ఆహ్వానిస్తుంటారనీ ఆయన అన్నారు.



స్కైలాబ్ రెండవ జట్టు అంతరిక్షంలోకి వెళ్ళేముందు అపోలో సమానాలో శిక్షణపొందుతున్న దృశ్యం. ఎడమనుంచి ఆలాన్‌బీన్, ఓవెన్ గారియెట్, జాక్ లూస్మా. స్కైలాబ్ రెండవ జట్టు జులై 28 న అంతరిక్షంలోకి వెళ్ళారు

చెడ పురుగుల చిత్రమైన చరిత్ర

శ్రీ

డి.వి.ఆర్. భాస్కరశాస్త్రి

వర్షం కురిస్తే వాతావరణం లేమగా ఉంటే, పుస్తకాలు, అలమారులు, తలుపులు, ద్వారబంధాలు కాస్త చెమ్మగిల్లితే, మనం ఏమరపాటుగా వుంటే చివరికి మనం కొడుక్కున్న బట్టలకు సైతం, విప్పకోకుండా వట్టివేసినట్టివేయగలిగే చెడపురుగులు చాలా విచిత్రమైనవి. ఒక్కొక్క పురుగు సుమారు సంవత్సరాలు కూడా జీవించగలదని శాస్త్రజ్ఞుల విశ్వాసం.

చీమలవలె చెదలుకూడా సంఘజీవులు. అయితే, ఇతర కీటకాలవలె శాకుండా, వీటికి శత్రవర్తి ఒకటి వుంటుంది. రాజదంపతులకు పనల పొదుగ్గాలు ఏర్పాటు చేసూ, సేవక కీటకాలు విశ్వాసంగా కృషి చేస్తూ వుంటాయి. అయితే, పిన్నా, పెద్ద కూడా సంఘంకోసం పాటుపడడం ఎలాగో చెదపురుగుల దగ్గర ఇతరులు నేర్చుకోవాలేమో!

గుడ్డులోనుంచి పిల్లగా బయట పడినదమొదలు కొని అవుపోటులు ఎదుర్కొంటూ అది పనిలో ప్రవేశిస్తుంది. నలుగురితోపాటు తానూ వున్నానని క్షేమించి పని చేస్తుంది. అయితే, తొలిరోజులలో పిల్లపురుగుకు పెద్ద పురుగులే ఆహారం పెడతాయి. పిల్ల పురుగుకు ఆహారం అవసరమైనప్పుడు ఎదుటబడ్డ పెద్ద పురుగులను తినే అవిపేస్తుంది. అప్పుడవి వాటి కడుపులో జీర్ణపై, ద్రవంగా వున్న ఆహారాన్ని నోట్లోకి తెప్పించి ఆ పిల్ల పురుగు నోటికి అందిస్తూ వుంటాయి. పిల్లలకు తిండిపెట్టి వాటిని పెంచే సమయంలో అక పురుగులు. మగ పురుగులు కూడా బాధ్యత వహిస్తూ వుంటాయి. పిల్ల పురుగు కొంచెం పెరిగిన తర్వాత స్వతంత్రంగా జీవించడం మొదలు పెడుతుంది. సామాన్యంగా చెదలన్నీ కర్రలో వుంటాయి కనక, దవడలతో అవి కర్ర కొరికివేసి తింటూ వుంటాయి. వృక్ష సంబంధ పదార్థాలపై అవి బ్రతుకుతూ వుంటాయి.

అయితే, చెదపురుగు తనకు తానుగా మంచి కర్ర ఎదైనా చూసి తిందామనుకున్నా, దాన్ని తవ్వి జీర్ణం చేసుకోలేదు. కాని, కర్రను కొరికి పొడిగా చేసుకొని, అ పుడుగు మ్రింగివేయడం మానదు. అప్పుడు దాని కడుపులో వుండే ప్రొటోజోవా అనే మరో రకం సూక్ష్మజీవులు ఈ కర్రపొడ్లలో రసాయన మార్పులు తీసుకొని వస్తాయి. క్రమంగా సంబంధాన్ని మార్చివేస్తాయి. చెదపురుగు ఆ సంబంధాన్ని పీల్చుకుంటుంది. పిల్ల చెదపురుగు శరీరంలో స్వతస్సిద్ధంగా ప్రొటోజోవా వుండదు. అయితే అదిలేదే జీర్ణక్రియ లేమనక, పెద్ద పురుగుల నోటిలో నుంచే చిన్నపురుగు వాటినికూడా గ్రహిస్తుంది. వాటి కడుపులో ఈ ప్రొటోజోవా ఉండకపోవడంచేత, కొన్ని రకాల చెదలు మంచికర్ర లోపికి పోలేవు. ఇల్లిపోయినకర్ర, అకు పెంట వాటికి ఆహారం.

సంఘంతోపాటు పిల్లపురుగు జీవిస్తూ ఉంటే, దాని మెడమీదనో, వీపుమీదనో, చిన్నచిన్న మూపురాలు ఒక్కొక్కప్పుడు పెరగవచ్చు. సేవకులకు ఇలాటి నిర్మాణం వుండకపోవడం ఒక విశేషం, ఒకానొక విశేషం.

చిన్న పురుగులు పెరిగిపెరిగి, రాజలక్షణాలో, సేవక లక్షణాలో సంపాందించుకోవడమేకాకుండా. కొన్ని పురుగులు సిపాయి లక్షణాలు కూడా సంపాందించుకుంటాయి. అలాంటి వాటికి తల పెద్దదిగా గట్టిగా తయారవుతుంది. ఒకవేళ చెదగూడు పగిలి పక్కనైనా చిదికితే, వెంటనే ఆ సిపాయి పటాలం అక్కడికి క్షణంలో హాజరవుతుంది. ఆ గూడు గోడలను అవి తంతో తట్టగానే మిగిలినవన్నీ ఒక్కసారి కార్యరంగంలో ప్రవేశిస్తాయి. రంపపు పొట్టలాంటి ఆకర్ర పొడితో తమ తమ లాలాజలం కలిపి గజ్జగా చేసి, చిదికిపోయిన గూటిని బాగు చేసి వేస్తాయి. చెదగూడు మళ్ళీ ఎప్పటిలాగే పటిష్టంగా, చీటిగా, అయిపోతుంది. చెదలు వేడి పొడిగాలి తట్టిందలేవు. తేమ ఉన్నంతకాలం యదేచ్ఛగా వృద్ధి అవుతూ వుంటాయి.

అందువల్లనే, ఇళ్ళలో మనకు తటస్థించే చెదలు అవి ఎప్పుడు, ఎక్కడి ప్రవేశం బాయో తెలియకుండా దాతుర్యంతో తలపడ్డువిడు. పుస్తకాలు, బట్టలు తినివేసూ వుంటాయి. బయట వేడిమి గాలి లోపలికి చొరవియకుండా కర్ర వస్తువులు పైకి గట్టిగానే వున్నట్టు కనిపించేటట్టు వుంచుతూ లోపల లోపల తినివేసి, గుల్లదారిపోయేలా చేస్తూ వుంటాయి

చెదలు కేవలం తెల్లచీమలని పొరపాటు పడినవారుని లేకపోగా ఇప్పుడు గ్రహించవచ్చు. ఇవి తేలికగా, అకిరాలా కొంపలు బార్చివేయగలవు కనక, క్రిపాట్ ఆయిల్ వంటి ఘాటు క్రిమినాశకాలు వాడడం అవసరం. అంతకంటే హాని, వేడి చెలుకు, పొడిగాలి, ఇళ్ళలోకి వచ్చేలా చూడడం ముఖ్యం. స్వతస్సిద్ధంగా మనకు లభించే క్రిమినాశకాలలో సూర్యరశ్మి చాలా ప్రధానమైనది. కనుక, పుస్తకాలు, పెట్టెలు, బట్టలు అవీ చెమ్మగిల్లి చెదలకు నిలయాలు కాకుండా జాగ్రత్తపడడం ఎంతైనా అవసరం.

నూరు సెంచరీలు కొట్టిన

మైకేల్ కోలిన్ క్రాడ్రీ

క్రికెట్ అయిదవ టెస్టు క్రికెట్ ఆడ్డూరాలై

కొన్ని ఉత్తమమైన "జైకో" పుస్తకాలు

గ్రంథ ప్రచురణ రంగంలో భారతదేశంలో మొట్టమొదటిది అయినందున, జైకో పబ్లిషింగ్ హౌస్ (బొంబాయి) వారు ఆ రంగంలో అందరికంటె ముందంజ వేశారు. వీరి తాజా ప్రచురణ నందరు రె.3.94 అయినందున, వీరి 400 పేజీల గ్రంథంకూడా త్వరలో రాగలదని ఆశించవచ్చు. ఈ ఘనవిజయ సాధనకు ఆ సంస్థ గర్వించదగినదే.

ఇటీవల సమీక్షార్థం మాకు చేరిన జైకో పుస్తకాలు ఎనిమిదింటిలో రెండు నవలలు వున్నాయి. ఒకటి, నరేంద్రనాథ్ మిత్రా వ్రాసిన మహానగర్ (వెల మూడురూపాయలు) రెండవది - మాయాఖన్నే వ్రాసిన "ఐస్ ఎ మేజర్ ఆఫ్ మిస్ట్రెస్" (వెల నాలుగు రూపాయలు) వీటిలో మొదటిది ఉత్తమమైన బెంగాలీ నవలలలో ఒకటి. దాన్ని ఇంగ్లీషులోకి చక్కగా అనువదించారు ఎస్. కె. భట్టాచార్జీ, ఎం. ఎస్. ప్రాంతా. దీన్ని చలనచిత్రంగా రూపొందించిన శ్రీ సత్యజిత్ రాయ్ అన్నట్టు "మిత్రా నిజాయితీగల రచయిత."

"మధ్యతరగతి ప్రజల జీవితాన్ని ఆయన చిత్రించిన తీరు పాఠకులను దిగ్భ్రాంతి కలిగిస్తుంది". "మహానగర్"లో మిత్రాలో ఈ గుణగణాలన్నీ కొట్టవచ్చినట్టు కనిపిస్తాయి.

మాయాఖన్నే ప్రసిద్ధురాలైన పత్రికా రచయిత్రి కావచ్చునాని, వృత్తిరీత్యా శాస్త్రవేత్త విషయంలో ఆమెకు, మిత్రాకు పోలిక లేదు. ఆమె నిష్పందేహంగా తెలివిగలదే కాని, ఉత్తమ నవలా రచయిత్రికి కావలసింది శేవలం తెలివి కాదు.

మూడవ పుస్తకం కథానికల సంకలనం. సంకలన కర్త శ్రీ శతీంద్రసింగ్. మొదట సంజాలీలో వెలువడిన ఈ కథానికలను శ్రీ కుశ్వంత్‌సింగ్ ఇంగ్లీషులోకి అనువదించారు. "డ్రీమ్స్ ఇన్ డెత్రీస్", అన్న పేరుతో వెలువడిన ఈ సంకలనం చాలా బాగున్నది. (వెల మూడు రూపాయలు).

మరొక సంకలనమే అయిన శ్రీ జి. డి. పోద్దార్ వ్రాసిన కథానికల సంపుట కూడా వెలువడింది. ఇది వాస్తవమైన కథలు. వ్యాయామూరిగా ఆయన అనేకమంది వేరస్థులను విచారించారు. గాంధీజీని హత్య చేసిన నాథూరామ్ గోడే, అతడి అనుచరులనుకూడా ఆయన విచారించారు. "ది మర్డర్ ఆఫ్ ది మహాత్మా అండ్ అదర్ కేసెస్ ఫ్రమ్ ఏ జడ్జిస్ నోట్‌బుక్" అన్న తన గ్రంథంలో ఆయన ఈ వేరస్థులలో మరీ వేరస్థులైన వారిని గురించి, వారి వేరాలను గురించి వివరించారు. దీని వెల నాలుగు రూపాయలు.

ఇక ఆద్యంతం అనుకిరపైన గ్రంథం. కొన్నిచోట్ల చాలా బాగున్నది,

విషయం వేరు. ఈ గ్రంథంవలెనే ఆద్యంతం అనుకిదాయకమైనట్టిది, ప్రతిభాన్వితమైనట్టిది జాన్ గాల్‌బ్రేత్ వ్రాసిన "యాస్ ఆమెరికన్ సీ యూ ఆఫ్ ఇండియా" అన్న గ్రంథం (వెల నాలుగు రూపాయలు) ఇది ఇండియాలో అమెరికా రాయబారిగా తన స్మృతులను వివరిస్తూ ఆయన వ్రాసిన బృహద్గ్రంథానికి సంక్షిప్త రూపమైనా, ఇండియాకు ప్రత్యేకంగా సంబంధించిన ఏ విషయాన్ని ఇది వదిలిపెట్టలేదు. భారతదేశాన్ని గురించి, భారతీయ నాయకులను గురించి ఆయన వర్ణించిన తీరు ప్రతిభావంతంగా వుంది. మనం ఆయనతో ఏకీభవించవచ్చు కాని, ఆయన శైలి లోని, ఆయన విషయ వివరణా నైపుణ్యం లోని ఆకర్షణను మాత్రం మనం కాదనలేము. ఒక్కొక్కప్పుడు కటువుగా కనిపించే అయన విర్మొగిమోజమి ఆయన ఆకర్షణలో భాగం.

"కాశ్మీర్ : వాట్ రియల్లీ హాపెన్డ్" అన్నది రాజకీయ గ్రంథం. (వెల 4.50) నెహ్రూ మంత్రివర్గంలో సభ్యుడు. రఫీ అహమ్మద్ కిద్వాయ్ పట్నహిత వహించినవాడు అయిన శ్రీ అకిల్ ప్రసాద్ జైయిన్ వ్రాసిన పుస్తకమిది.

"మై ఇయర్స్ విత్ నెహ్రూ-కాశ్మీర్" అన్న గ్రంథంలో బి. ఎన్. మల్లిక్ పేర్కొన్న విషయాలకు, బి. ఎం. కౌల్ తన "అన్ టోల్డ్ స్టోరీ"లో పేర్కొన్న విషయాలకు ఈ గ్రంథంలోని అంశాలకు చాలా భేదా వుంది. ఈ ముగ్గురిలో ఎవరికి వారే తమకు తెలిసినవి విషయాలు తెలియనవి చెబుతున్నప్పుడు ఏది నిజమో చెప్పడం ఎవరికైనా కష్టమే. ఏమైనా జైయిన్ గ్రంథం నిజానికి దగ్గరగా వున్నట్టు చెప్పవచ్చు.

క్రీడారంగ ప్రియులకు అరవిందపర్మ వ్రాసిన "ఎలివెంట్ క్రికెట్ టెస్ట్ హాస్ దర్స్" అన్న గ్రంథం (వెల మూడు రూపాయలు) చాలా అనకివి కలిగిస్తుంది. అలాగే భోజన ప్రియులకు అడుణ రిడ్డు సింఘాని వ్రాసిన "వైనిస్ కుకింగ్" అన్న గ్రంథం (వెల మూడున్నర రూపాయలు) అత్యంత పుస్తకమైనది.

జైకో పుస్తకాలు అన్నిరకాల అభిరుచులుగలవారిని సంతృప్తి పరుస్తాయి. వాటి ధర కూడా సరసమైనదే. వాటి ప్రచురణలలోకూడా ఉన్నతమైనవే."అందరికీ అందుబాటులో వుండే ధరలకు ఉత్తమమైన గ్రంథాలను అందించగలం"మని వారు చెప్పే మాట పొల్లుమాట కాదు.

"మనిషి-చిలక": కొత్త గేయాల సంపుటి

అందరు మనుషులూగే కవికూడా ఎదుగుతాడు. ఒకప్పుడు అతనికి మధురమనేదే ప్రియమైతే ఇప్పుడతనికి వీరవిహారాతీతే మరీ ప్రియమైనవి. అలాంటి అతనికి అందమే ప్రియము. అతడు మనలో తీయతీయని కలలను రేకెత్తిస్తే, ఈవాడు అందు ఉన్నది ఉన్నట్టుగా చెప్పు. తనచేతనైనంతగా లోకాన్ని మంచిదారిని నడిపిస్తాడు. ఈ యత్నంలో అతనికి ఎటువంటి అడ్డంకులు వచ్చినా, తన ప్రయత్నం మానడు. ఇందుకు తార్కాణంగా నారాయణరెడ్డి క్రొత్త రచనల సంపుటము. "మనిషి చిలక"ను తీసుకోవచ్చును. ఈ రచనను లోకవ్యవహార రీత్యా వచన కవితా సంపుటి" అంటారు. కాని రూపంలో వచనంలా కనిపించినా ప్రతి మాట కవితాత్మకంగా తోస్తుంది.

ఆకాశ మంటే అతనికి అమిత ప్రీతి
అయినా, ఎగరడానికి రెక్కలు లేవే
సముద్ర మంటే అతనికి చచ్చే
ఉంత మక్కువ
అయినా ఈదగలిగిన చేతులు లేవే—

అంటాడు ఒకచోట నారాయణరెడ్డి, ఇటువంటి వ్యక్తివే ఇంగ్లీషులో "ది నైటింగ్ సోర్" అంటాడు. ఉత్తమ కవికి వుండవలసిన లక్షణం ఇది- అతను వచనంలో వ్రాసినా, గణయతి ప్రాసలను పాటిస్తూ వందస్సులో వ్రాసినా ఈ పుస్తకాన్ని 'మనిషి-చిలక' అంటాడు కవి చిలక మన అంతరాత్మ - ఎప్పుడూ ప్రబోధిస్తూనే వుంటుంది. ఒకప్పుడు ఆ ప్రబోధాన్నివిని లోకానికి మేలుచేస్తాము; ఒకప్పుడు పెడచెవిని పెడతాము

మృదువైన మాటతోనే తీవ్రమైన భావాన్ని కలుగజేసారు కవి ఇక్కడ:

మందానికైనా చిలకలేదే
వైతరణి, ఆ మూగమనిషికి

నారాయణరెడ్డి అనుభవంలో ఈనాటి మానవుడు పడికొని విషయాలెన్నో పాటు

శ్రీ ఆచంట జానకిరామ్

పడుతూ నిజంగా విలువగల బాటి దెసమూడ దిసేలేదు. ఈ బాట ఇంతో అంతో మన అందరిని వేధిస్తోంది అనుకుంటాను.

అంతో ఇంతో ఇంగితమున్నా
అర్థమను పోగొట్టుకున్నాడు. మనిషి
కొన్నిచోట్ల. ఎంతో సులభంగా ఉంటుంది
ఈ వేదన:

ఆశయాల చిరుగు కొమ్మలు
అంతరంతరం పడలుతున్నాయి.

అయితే, కొందరు తమ ఆశయాలనుపటు వంటి సందర్భంలోను విడనాడరు. ప్రాపంచిక విషయాలు కొన్ని వారికి అక్కరలేనివి కాదు-వాటికంటే మరీ విలువైనవని కొన్ని ఉంటాయి, ఈ విలువైన విషయాలను తమ నిత్య జీవితంలో పాటించేవారు ముందు తరాలవారికి మార్గదర్శకులు అవుతారు. అటువంటి వారికి లోకంలో చాలామంది ప్రతికే ప్రజలకు "నకిలీ ప్రజలు" అవుతుంది.

ప్రపంచమంతా నాదీ, మీదీ అనుకునే "వసుధైక కుటుంబమునకు" చెందినవారికి, ఒకజిల్లా, జిల్లాలో మరో ప్రదేశానికి రాష్ట్రాంగ పరిపాలనా సౌకర్యం కోసం మార్పులుచేసినా, అంతగా పాటించవలసిన విషయంకాదు. కాని, తమకు తమ మాతృదేశమంటే ఎంతో ప్రీతి అని భావించేవారు (నిజంగా, వ్యక్తులకోసం యత్నించేవారు) తమ ప్రదేశానికి చెందిన "ఒక్క ఊరు పక్కవారికి దక్కితే కొంపమునిగిపోయిందనుకుంటారు, వేను తెలుగు వాణ్ణి; తెలుగు సంస్కృతి నా కెంతో ఇష్టమైనది. అంతమాత్రంచేత, కొత్తగా రూపొందిన - మాటపడనకు- "ప్రకాశం" జిల్లాలో నా ఊరు కలిసే వేమ నా బాధ పడవలసిన అవసరం ఏమాత్రం లేదు కాని ఎన్ని విహంగం పడలు. ఎంతటి లా- చీ ఎంతటి హింసాకాండ. అకూడాదాం అల్లాగ వుండాలని పటు చెబుతూ ఉపదేశిస్తారు ఇంతటి సంకుచితమైన దృష్టిని తీవ్రంగా విరిచేస్తాడు కవిగా నారాయణరెడ్డి తమ రచనద్వారా.

వాకు గణ యతి ప్రాసలు అంతగా తెలియవు. కాని, కేవలం వచనాన్ని కవిత్వంలోకి మార్చేది అంతర్గతమైన సంగీతమని నేను తెలుసుకున్నాను. అందుకే నారాయణరెడ్డి వ్రాసిన మాటలు: "ఇది ఒక రాక్షసి విషమ కృత్యాలకు ఎదురు తిరిగిన పదునుగారి" అనవి ఒక మోస్తరు ముఖ్యాంశవరాలు" ఒకరీతి "రాగలో" అని తన్నుంది నాకు. రెండు మూడు పార్టు పైకి వల్లిస్తే తదువరికి అ భావమే కలుగుతుంది అనుకుంటాను.

నారాయణరెడ్డి ఈ రచనలో కొంత తమ కార్యరంగంకూడా గుర్తిస్తాము మనము:

"దీపాలు దోచే అలజాటున్నా
దీప లిచ్చి రక్షించాడు
ఏ అలిని పాందాలని — అ కర్రి
దొంగ" అంటాడు ఒకచోట

మన పూహలే మన మనస్సులో స్వర్గాన్ని కావి, నరకాన్ని కావి సృష్టిస్తాయి. అని ఒక విశ్వ తత్వం ఉన్నది. ఇంగ్లీష్ భావలో. ఆ భావాన్నే—

—మనిషంటే నాకు
అపరిమితమైన జాలి
అదే కొంపే బృందావనిగా
అనుభూతి చెందె వనమాలి...అని

ప్రకటిస్తాడు కవి ఒకచోట.

కవిమైన కవికి ఎంతో ఓర్పు ఉంటుంది తన ఆశయాలు బండిక్రింది పల్లేరుగా పలిగిపోయినా, ఆశను వదలడు కవి. అందుకే ఈ పూటలు :

ఎన్నెన్ని గాయాలైనా హృదయం
ఇంకా పచ్చగానే వుంటవి
ఇప్పటికీ పమ్ముతున్నాను.

మామూలు మనిషికన్న ఎంతో దివ్యత్వముందని నమ్మడానికి ఎంతో ధైర్యం కావాలి. ఒకచోట నారాయణరెడ్డి అంటాడు:

మనసు అనాదనుంది నిత్యం—

మనిషిని దేవతగా మలచాలని
ఆరాటపడే ఆ పేద మనసును
అనుక్షణక్షణమే అడ్డగిస్తాయి,

కవిగా మనలను ఉత్తేజపరుస్తాడు నారాయణరెడ్డి ఇల్లా

కోడుకోవోయి మనిషి
కోకిల రాగాలన్నీ
కాసు తినేది ఒకడు చిగురైనా
గాన మనిలు పంచాలని,

కవి ఎప్పుడు ఆశావాది అనే మాట ఉంది ఇంగ్లీషులో. దానికి అనుగుణంగా అంతా పచ్చగా ఉంటే ఎంత బాగుంటుంది. అకులే కాదు:- బాటి నడుమ ఉంటేనే పూలు: కాలనే కాదు - బాటిమధ్య జాగా చేసుకునే మేమాలూ అన్నీ పచ్చగా ఉండాలి.

మేమాలు పచ్చగా ఉండవు: కాని, ఇక్కడ కవి ఉద్దేశించింది : మేమాలున్నూ ఎంతో బోయిమానంగా ఉండాలని. అప్పుడే చీకటి వదుతూన్న ఆకాశానికి క్రొత్త వెలుగు వస్తుంది. ఇదే కవి కోరేది.

ఒక రెడ్డిగారు ఆకాశంవరకు గుదా రూపాయలు,

జీసస్ జీవితంపై రసవత్తర నృత్య ప్రదర్శన



విజయవాడలో సువార్తవాణి ఆధ్వర్యాన ఏసుక్రీస్తు జీవిత గాథ ఆధారంగా "కింగ్ కర్తవ్యం" నృత్య నాటిక ప్రదర్శన జరిగినప్పటి చిత్రం. ఆ సందర్భంలో ప్రసంగిస్తున్న రివరెండ్ వాన్‌డుర్‌స్టీను కూడా ఫొటోలో చూడవచ్చు

